ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -254 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 18 జులై 2025



## వాళ్లది ఓట్ల రాజకీయం..

# నాది అభివృద్ధి సంకల్పం..!



### మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి 3 పంపుల ద్వారా హంద్రీనీవాకు నీటిని విడుదల చేసిన సీఎం.



- హంద్రీనీవా ప్రాజెక్టుతో రైతులందరికి మేలు
- ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు
- సీమ కరువు కాటకాలు తెలిసిన వ్యక్తిని
- ఎన్టీఆర్ ఆలోచనలో పుట్టిందే హంద్రీనీవా
- గత ఐదేళ్లు జగన్ ఏమీ చేయలేదని విమర్శలు

**నందికొట్కూరు ,జులై 17 ఆంధ్ర ప్రగతి** రాయలసీమకు నీరు ఇచ్చానన్న సంతృప్తి ఎప్పటికీ మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు నీటితో బాగుపడే రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాలలో సీఎం పర్యటించారు. జలహారతి కార్యక్రమంలో భాగంగా మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హంద్రీనీవాకు నీటిని విడుదల చేశారు.

2లో





# నాటో ద్వంద్వ ప్రమాణాలు

2లో

- నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన
- రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలకు నాటో చీఫ్ హెచ్చరిక
- 100 శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని స్పష్టీకరణ
- నాటో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న భారత విదేశాంగ శాఖ

# 22 ప్రాజెక్టులతో 30,899 ఉద్యోగాలు

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ ఎస్ఐపీబీ సమావేశం
- హాజరైన లోకేశ్, అచ్చెన్నాయుడు, కేశవ్, టీజీ భరత్, అనగాని తదితరులు
- రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు ఆమోదం
- మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు

**అమరావతి,జులై 17 ఆంధ్ర ప్రగతి** రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఎకో సిస్టం ద్వారా ఆయా ప్రాజెక్టులతో పాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ధి కలుగుతుందని సీఎం స్పష్టం చేశారు. గురువారం నాడు సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా 2లో





2లో

# బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ

- అందరూ వద్దంటున్న ఆ లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో!: షర్మిల
- బనకచర్ల ప్రాజెక్టు విషయంలో షర్మిల విమర్శలు
- బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ అని వ్యాఖ్యలు
- అర్థంపర్థంలేని ప్రాజెక్టులు కడతామంటే చూస్తూ ఊరుకోబోమని వెల్లడి

## 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం...

- టీడీపీ నుంచి 53, జనసేన నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురికి చాన్స్
- సామాజిక సమీకరణాలు అనుసరించి కూటమి సర్కారు నిర్ణయం



2లో

## 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం : మంత్రి నాదెండ్ల

- కానూరులో రైస్ మిల్లర్ల ప్రతినిధులతో మంత్రి నాదెండ్ల సమావేశం
- ధాన్యం సేకరణ పైలట్ ప్రాజెక్టు విజయవంతమైందని వెల్లడి
- కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందని వివరణ



2లో

# వల్లభనేని వంశీకి షాక్

### ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి -హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం

**న్యూఢిల్లీజులై 17 ఆంధ్ర ప్రగతి** అక్రమ మైనింగ్ కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీం ధర్మాసనం పక్కన పెట్టేసింది. ఈ కేసులో వంశీకి ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది.

మిగతా 2లో



2లో

# బనకచర్ల ప్రాజెక్టు ఓ గుదిబండ

అమరావతి,**జులై 17 ఆంధ్ర ప్రగతి**
బనకచర్ల ప్రాజెక్టు అంశంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అందరూ వద్దంటున్న పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చంద్రబాబుకు అంత ప్రేమెందుకో ప్రజలకు అర్థం కావట్లేదంటూ సోషల్ మీడియాలో స్పందించారు. ఆ ప్రతిపాదన పనికిరాదని రాయలసీమ ప్రొఫెసర్లు చెబుతున్నారు... రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు తప్ప ప్రయోజనం లేదని ఇంజినీర్లు మొత్తుకుంటున్నారు... కాంట్రాక్టర్ కు తప్ప ఏపీకి ఏమాత్రం ఉపయోగపడని గుదిబండ ప్రాజెక్టు కోసం రాష్ట్రాన్ని, పాలనను గాలికి వదిలేసిన చంద్రబాబు, ఢిల్లీ చుట్టూ అంత ఆత్రంగా ఎందుకు తిరుగుతున్నట్టు అని షర్మిల ప్రశ్నించారు.
"బనకచర్ల లింక్ ప్రతిపాదన పోలవరం అసలు ప్రాజెక్టుకే ఎసరుపెడుతుందని పోలవరం ప్రాజెక్టు అథారిటీ చెబుతున్నా చంద్రబాబు గారికి ఎందుకు అర్థం కావడం లేదు? మీ సొంత ప్రయోజనాల కోసం ఏకంగా పోలవరాన్నే ముంచేద్దామని ప్లాన్ చేస్తున్నారా? అందుకే ఎత్తు తగ్గించారా? ఏ నీళ్ల కోసం బనకచర్ల లింక్ ప్రతిపాదన చేశారని గోదావరి అథారిటీ అడిగిన దానికి మీ సమాధానం ఎక్కడ? రాయలసీమకు హక్కుగా రావాల్సిన కృష్ణా, తుంగభద్ర నీళ్ల గురించి ఆలోచన చేయకుండా, ముక్కు ఎక్కడంటే తలచుట్టూ తిప్పినట్లుగా గోదావరి నుంచి తెస్తామనడం ఎవరిని మోసం చేయడానికి? 2014 నాటికి మహానేత వైఎస్సార్ ప్రారంభించిన జలయజ్ఞం పెండింగ్ ప్రాజెక్టులు దాదాపు 39కి పైనే. ఈ 10 ఏళ్లలో టీడీపీ, వైసీపీ ప్రభుత్వాలు తట్టెడు మట్టి కూడా తియ్యలేదనేది కళ్ళకు కట్టిన వాస్తవం. పెండింగ్ ప్రాజెక్టులకు సుమారు రూ.40 వేల కోట్లు వెచ్చిస్తే 50 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు, కోటి మంది జనాభాకు తాగునీరు అందుతుందని తెలిసినా... ఇప్పటి కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం బాధాకరం. పోలవరంతో సహా జలయజ్ఞం ప్రాజెక్టులు పూర్తి చేస్తే బనకచర్ల అవసరం లేదని తెలిసి చంద్రబాబు గారు అనుమతుల కోసం ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారంటే ఇది అవినీతికి వ్యూహం కాకపోతే మరేమిటి? ఇక బీజేపీ దత్తపుత్రుడు జగన్ మోహన్ రెడ్డి గారు పోలవరం గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వర్ణించినట్లుంది. వైఎస్సార్ కొడుకై ఉండి 5 ఏళ్లలో పోలవరంలో తట్టెడు మట్టి తీశారా? మహానేత ఆశయ సాధకుడే అయితే పోలవరంపై ఎందుకు నిర్లక్ష్యం చేశారు? 2022లో పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 మీటర్ల కుదించిన పాపం ఆనాటి మీ ప్రభుత్వంది కాదా? అంచనా వ్యయం రూ.55 వేల కోట్ల నుంచి రూ.37 వేల కోట్లకు తగ్గిస్తుంటే వేడుక చూసింది మీరు కాదా? ప్రాజెక్ట్ ఎత్తు కుదింపు పాపం ముమ్మాటికి జగన్ గారిదే. బీజేపీకి అమ్ముడుపోయి మోదీ కోసం పోలవరం ప్రయోజనాలను తాకట్టు పెట్టి... ఇప్పుడు ఎత్తు పెంచాలని మాట్లాడుతున్న మాటలు బీద ఏడుపులు తప్ప మరోటి కాదు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. చివరి రాష్ట్రంగా మిగులు జలాలను వాడుకోవడం రాష్ట్ర హక్కు... ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు లేవు. కానీ పెండింగ్ ప్రాజెక్టులకు పక్కన పెట్టి, మీ స్వార్థ ప్రయోజనాల కోసం అర్థం పర్థం లేని ప్రాజెక్టులు కడతాం అంటే చూస్తూ ఊరుకొనేది లేదు. వెంటనే బనకచర్ల ప్రయత్నాలు ఆపండి. ముందు పోలవరం సంగతి తేల్చండి. పాత డీపీఆర్ ప్రకారమే పోలవరాన్ని 45.7 మీటర్ల ఎత్తులో నిర్మాణం జరిగేలా చూడండి. పెండింగ్ లో ఉన్న జలయజ్ఞం ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పూర్తి చేయండి" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

**● నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన**

న్యూఢిల్లీ,**జులై 17 ఆంధ్ర ప్రగతి**
రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. భారత్‌కు ఇంధన భద్రత అత్యంత ప్రాధాన్యత అని, ఈ విషయంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.మార్క్ రూట్, అమెరికా సెనేటర్లతో కలిసి వాషింగ్టన్‌లో జరిగిన ఒక సమావేశంలో, భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తే 100 శాతం సెకండరీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు**మిగతాది 2లో...**
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగుణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు.కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ చమురు ధరలు స్థిరంగా ఉన్నాయని, లేకపోతే బ్యారెల్‌కు 120-130 డాలర్లకు చేరేవని వెల్లడించారు. ఈ సందర్భంగా, భారత్ తన ఇంధన వనరుల విషయంలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేసింది

## 22 ప్రాజెక్టులతో 30,899 ఉద్యోగాలు

**(మొదటి పేజి తరువాయి)**
అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, కె.అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ లు హాజరయ్యారు. ఎస్ఐపీబీ సమావేశానికి సీఎస్ కె.విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన రూ.39,473 కోట్ల విలువైన పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదాన్ని తెలియచేసింది. పరిశ్రమలు-వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం పొందాయి. మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి. పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతో పాటు ఆ ప్రాంతంలో ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. భూములు ఇచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం పేర్కొన్నారు. భూములు కేటాయించిన ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా తమ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాల్సిందిగా సీఎం ఆదేశాలు జారీ చేశారు. కేవలం నిర్దేశిత ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధంగా కార్యకలాపాలు వచ్చేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రత్యేకించి సర్వీసు సెక్టార్ కూడా వచ్చేలా ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేయాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు. పీపీపీ విధానంలో చేపట్టే పర్యాటక ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను సేకరించి సిద్ధం చేసుకోవాలని అన్నారు. శ్రీశైలంలో దేవాలయంతో పాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువ మంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే శ్రీశైలం రహదారి విస్తరణపైనా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. ఆతిథ్య రంగంలో కేవలం హొటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సేవల రంగానికి సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. మరో వైపు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఎంత మందికి ఉద్యోగాలను కల్పించామో వివరాలు తెలిసేలా ఎంప్లాయిమెంట్ పోర్టల్ రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

## 10 శాతం విరిగిన బియ్యం సరఫరాకు సువర్ణ అవకాశం: మంత్రి నాదెండ్ల

అమరావతి**జులై 17 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన లక్ష్యాల ప్రకారం, కేంద్రానికి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ (విరిగిన) బియ్యంతో సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు సిద్ధం కావాలని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు.ఈరోజు విజయవాడ కానూరులోని సివిల్ సప్లై భవన్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన రైస్ మిల్లర్ల ప్రతినిధులతో జరిగిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాలలో 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించడం ద్వారా పైలెట్ ప్రాజెక్టు విజయవంతమైందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం దేశంలోని 5 రాష్ట్రాల నుంచి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించేందుకు సిద్ధంగా ఉందని మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు హర్యానా, పంజాబ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి 10 శాతం బ్రోకెన్ రైస్‌ను సేకరించేందుకు లక్ష్యాలు ఇచ్చారని ఆయన వివరించారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రం నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ ను 10 శాతం బ్రోకెన్ రైస్ తో కేంద్రానికి సరఫరా చేసేందుకు రైస్ మిల్లర్లు వారి సంసిద్ధతను స్పష్టమైన ప్రతిపాదనల ద్వారా తెలియజేయాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడి బియ్యం అందించడంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి రైస్ మిల్లర్లకు పిలుపునిచ్చారు. సంబంధిత రైస్ మిల్లర్లు కేంద్ర ప్రభుత్వ నిబంధనలను అనుసరించి, సరఫరా చేయాల్సిన %జవీ=% బియ్యంలో బ్రోకెన్ శాతం 10 శాతం మించకుండా చూసుకోవాలన్నారు. నిబంధనల మేరకు రైస్ మిల్లులు అవసరమైన టెస్టింగ్, ప్యాకింగ్, ట్రాన్స్‌పోర్ట్ ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేసి, ఇచ్చిన గడువులోగా సరఫరా చేయాలని ఆయన సూచించారు.నాణ్యమైన బియ్యాన్ని కేంద్రానికి సమయానికి అందించడం వల్ల రాష్ట్రానికి మంచి పేరు వస్తుందని, 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' పేరు నిలబెట్టేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన అన్నారు. సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం లేకుండా, సంబంధిత అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో ముందడుగు వేయాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ సౌరబ్ గౌర్ ఐఏఎస్, సివిల్ సప్లై ఎండీ మానవీర్ జిలానీ ఐఏఎస్, సివిల్ సప్లై కార్పొరేషన్ ఉన్నతాధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం...

అమరావతి,**జులై 17 ఆంధ్ర ప్రగతి**
ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీ) నియామకాలపై కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్‌లను ఖరారు చేసింది. ఈ నియామకాల్లో టీడీపీ నుంచి 53 మంది, జనసేన పార్టీ నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురు చైర్మన్‌లుగా అవకాశం పొందారు.ఈ 66 చైర్మన్ పదవుల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. బీసీ సామాజిక వర్గాల నుంచి 17 మంది, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి 10 మంది, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) నుంచి ఐదుగురు, మైనారిటీల నుంచి ఐదుగురు చైర్మన్‌లుగా నియమితులయ్యారు. ఈ నియామకాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు, స్థానిక నాయకత్వానికి అవకాశం కల్పించే లక్ష్యంతో జరిగాయి.ఈ చైర్మన్‌ల నియామకం ద్వారా వ్యవసాయ రంగంలో సమర్థవంతమైన నిర్వహణ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.

# వల్లభనేని వంశీకి షాక్

**ముందస్తు బెయిల్‌పై మళ్లీ విచారించండి -హైకోర్టుకు సుప్రీం ధర్మాసనం ఆదేశం**

రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీం తప్పుబట్టింది. ఈ క్రమంలో గన్నవరం వైసిపి నేత వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పై మరోసారి హైకోర్టులో విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఏపీ ప్రభుత్వ వాదనలు వినకుండా హైకోర్టు తీర్పు ఇచ్చినట్లు ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ సుప్రీంకోర్టుకు తెలిపారు. విచారించిన సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పై తాజాగా విచారణ చేపట్టాలని హైకోర్టును ఆదేశించింది. ఇరువురి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటరు దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ



చేపట్టాలని ధర్మాసనం ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ- వారెంట్స్‌లోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఇరువురు వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర హైకోర్టును ఆదేశించింది సుప్రీం. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వ తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ.. కోర్టుకు చెప్పారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన నాలుగు వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ఏపీ హైకోర్టును సుప్రీం కోర్టు తేల్చిచెప్పింది. ఫిబ్రవరి 16న హైదరాబాద్‌లో ఉన్న వంశీని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గన్నవరంలో టీ-డీపీ కార్యాలయంపై దాడి, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసు, భూ కబ్జా, నకిలీ ఇళ్ల పట్టాల కేసు ఇలా వివిధ కేసుల్లో దాదాపు 137 రోజుల పాటు-జైలులో ఉన్న వంశీ ఇటీ-వలే విడుదలయ్యారు. ఆయనపై నమోదైన కేసుల్లో కొన్నింటికి ముందుస్తు బెయిల్, మరికొన్ని కేసుల్లో షరతులతో కూడిన బెయిల్ లభించడంతో ఈనెల 2న వంశీ విజయవాడ జైలు నుంచి బయటకు వచ్చారు.

# రాయలసీమకు నీరివ్వడమే లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**
ఈ సందర్భంగా రైతులతో నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. రాయలసీమ కరవు, కష్టాలు, ప్రజల బాధలు నాకు తెలుసు. నేను ఇక్కడే పుట్టాను. ఇక్కడే పెరిగాను. అనంతపురంలో కరవు వస్తే గడ్డి తెచ్చి పశువులను కాపాడిన పార్టీ మాది. రాయదుర్గం ఎడారిగా మారకుండా చర్యలు తీసుకున్నాం. సీమ చరిత్రను తిరగరాయాలని ఎన్టీఆర్ తొలిసారి ఆలోచించారు. హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగుగంగకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. ఆయన ఆశయాలను తెదేపా నెరవేర్చింది. రాయలసీమకు నీరిచ్చాకే చెన్నైకి నీళ్లు ఇస్తానని ఆనాడు ఎన్టీఆర్ చెప్పారు. హంద్రీనీవా నీరు 550 కి.మీ ప్రవహించి చిత్తూరు, కుప్పం వరకు వెళ్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. మల్యాల ద్వారా సుమారు 4 టీఎంసీల నీరు తీసుకెళ్లవచ్చు. కృష్ణగిరి, పత్తికొండ, జీడిపల్లి, పీఏబీఆర్, మారాల, గొల్లపల్లి, చెర్లోపల్లి, మదనపల్లె, చిత్తూరుకు నీరిచ్చే అవకాశం వస్తుంది. సమస్య ఎదురైతే సవాలుగా తీసుకొని పనిచేసే మనస్తత్వం నాది. వేరే రాష్ట్రానికి వెళ్తున్న కియాను అనంతపురం తీసుకొచ్చా. 8 నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియాకు నీళ్లిచ్చిన ఘనత మాది. రాయలసీమ రైతు కుటుంబాల్లో మార్పు రావాలనేదే నా లక్ష్యం. తొలి దశలో 1.98 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు వస్తుందని బాబు అన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ వచ్చిన జగన్ ఐదేళ్లపాటు- రాష్ట్రాన్ని నాశనం చేశారు. రాష్ట్రానికి పేరు రావాలని, ప్రజల జీవితాలు బాగుపడాలని నిత్యం కోరుకుంటా. రాయలసీమకు రూ.2 వేల కోట్లు- కూడా వైకాపా ఖర్చు చేయలేదు. హంద్రీనీవాకు కనీసం రూపాయి ఖర్చుపెట్టారా? అన్ని ప్రాజెక్టులు పూర్తి చేసింది మా ప్రభుత్వమే. మా హయాంలోనే పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, గండికోట వచ్చాయి. నదుల అనుసంధానం జరగాలనేది నా జీవిత ఆశయం. పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానిస్తే కరవు అనే మాటే ఉండదు. ఇప్పుడు రాయలసీమలోని అన్ని జలాశయాలు కళకళలాడుతున్నాయి. రాయలసీమను రతనాలసీమగా మారుస్తామనే ధైర్యం వచ్చింది.
శ్రీశైలం నుంచి ఎస్ఆర్‌బీసీ, ముచ్చుమర్రి, మల్యాల కాల్వలు వస్తాయి. హంద్రీనీవా నుంచి అనంతపురం, పత్తికొండ, గొల్లపల్లికి మరో కాల్వ వెళ్తుంది. గాలేరు-నగరి నుంచి గండికోట, అవుకు, మైలవరానికి నీళ్లు వస్తాయి. శ్రీశైలం నుంచి ప్రారంభమైన నీరు




తిరుపతికి వెళ్లే పరిస్థితి వస్తుందని అన్నారు. రాజకీయాలు సమస్యలు ఎప్పుడూ ఉంటాయి. క్లైమోమోర్ మైన్స్ కూడా నన్ను ఏమీ చేయలేకపోయాయి. రాయలసీమ లో అన్ని రకాల వనరులు ఉన్నాయి. మంచి రోడ్లు ఉన్నాయి. ఎక్కడికైనా సులువుగా వెళ్లవచ్చు. వైకాపా హయాంలో ఐదేళ్లపాటు- ఒక్క గుంత కూడా పూడ్చలేదు. రాష్ట్రంలో ఆర్అండ్‌బీ రోడ్లను అందంగా మారుస్తాం. చెప్పిన ప్రతిమాట నిలబెట్టు-కుంటు-న్నానా? లేదా? గత ప్రభుత్వం పింఛను రూ. వెయ్యికి పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకుంది. మేం వచ్చాక ఒకేసారి రూ. వెయ్యి పెంచి పింఛను ఇచ్చాం. దివ్యాంగుల పింఛను ఒకేసారి రూ.6 వేలకు పెంచిన ఘనత మాదే. పేదవాడికి అన్నం పెట్టే క్యాంటీ-న్లు మూసేశారు. మేం వచ్చాక మళ్లీ 207 అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. 21 దేవాలయాల్లో అన్నప్రసాదం ప్రారంభించాం అని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా ఫేజ్-1 కాల్వల విస్తరణ పనులు పూర్తి కావడంతో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నీరు విడుదల చేశారు. జలహారతి ఇచ్చి నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్‌లో రెండు మోటార్లను ఆన్ చేశారు. నీటి విడుదలతో రాయలసీమకు తాగు, సాగునీటి కష్టాలు తీరనున్నాయి. 12 ఏళ్ల తర్వాత సీమకు 40 టీఎంసీల నీరు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా జలవనరులశాఖ ఏర్పాటు- చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సీఎం తిలకించారు. ప్రాజెక్టు అలైన్ మెంట్, ఆయకట్టు-, కృష్ణా రివర్ బేసిన్ మ్యాప్‌లను పరిశీలించారు. పంపింగ్ స్టేషన్ వ్యూపాయింట్ నుంచి నీటి విడుదలను వీక్షించారు. నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. రాయలసీమలో అరాచకం సృష్టించాలని మాజీ సీఎం జగన్ చూస్తున్నారని ఈ సందర్భంగా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. బనకచర్లపై జగన్ మాటలను చరిత్ర క్షమించదన్నారు. కేవలం 100 రోజుల్లోనే హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 12 పంపులకు పెంచాం. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేని పరిస్థితి నెలకొంది. జగన్ మళ్లీ పాలెగాళ్ల సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది మా పార్టీయే. మీ వైపు ఎంతమంది మారినా.. మా వైపు ఒకే నాయకుడు ఉన్నారు. వైకాపా నేతలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారని పయ్యావుల కేశవ్ విమర్శించారు.






## నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# విద్యార్థి ప్రతినిధుల ఎన్నికలు.!







**ఆంధ్ర ప్రగతి**
**నంద్యాల టౌన్ జులై 17:**
నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఇటీవల హెడ్ బాయ్, హెడ్ గర్ల్, హౌస్ క్యాప్టన్లు, వైస్ క్యాప్టన్లు, ప్రిఫెక్టులు మరియు క్లాస్ మానిటర్ల ఎన్నికలు మన దేశంలో జరిగే ఎమ్మెల్యేలు మరియు ఎంపీల సాధారణ ఎన్నికల మాదిరిగా నిర్వహించబడ్డాయి.
విద్యార్థులు ఈ ఎన్నికల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమాలు, ఓటింగ్ ప్రక్రియ, ఓటర్ స్లిప్‌లు, బ్యాలెట్ బాక్సులు, మరియు చేతిపై ముద్ర వేయడం వంటి అంశాల ద్వారా పూర్తి ప్రజాస్వామ్య అనుభవాన్ని విద్యార్థులు పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన వైఖరి మరియు నైతిక విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించింది.
ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఎన్. ఆనంద్ గుప్తా, డైరెక్టర్ ఎన్. రోహిత్ మరియు ప్రిన్సిపాల్ మోమిన్ ఫరాయతుల్లా.. విద్యార్థులతో మాట్లాడారు. వారు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రజాస్వామ్యంలో ఓటు వేయడం ఎంత గొప్ప బాధ్యతయో విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు. ఓటు హక్కు మనకు ఇచ్చిన గొప్ప హక్కు మాత్రమే కాకుండా, అది మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా వారు వివరించారు.అలాగే పోటీలో పాల్గొన్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు మరియు ఎన్నికలో విజయం సాధించిన



వారిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలను నాటేందుకు చేసిన ప్రయత్నంగా నిలిచిందని పేర్కొన్నారు.






---

## నంద్యాల జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి...!

**జూలై 30, 31న డోన్ లో జరిగే సీపీఐ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి.భారత కమ్యూనిస్టు పార్టీ. (సీపీఐ)**

**మహాసభల విజయవంతానికి విరివిగా ఆర్థిక, హార్దిక సహకారం అందించండి. మహాసభల కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు.**

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 17:**
భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నంద్యాల జిల్లా రెండవ మహాసభలు ఈనెల 30, 31న డోన్ పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా మహాసభల సంబంధించిన కరపత్రాలను స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి భార్గవ్.యన్నా, సహాయ కార్యదర్శిలు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సీపీఐ నాయకులు ప్రదీప్, మధు, సాయి, ఖదీర్ ల ఆధ్వర్యంలో విడుదల చేసి అనంతరం నాయకులు మాట్లాడుతూ..భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) భారత గడ్డపై ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని, ఆవిర్భావం నుండి దేశ స్వాతంత్రం కోసం, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం, సమరశీల పోరాటాలు నిర్వహించిందని ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం, బ్యాంకుల జాతీయాకరణ, భూసంస్కరణల చట్టం, ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, తీసుకు రావడంలో క్రియాశీలక పాత్ర పోషించిందని దేశ సమైక్యత, సమగ్రత, సమానత్వం కోసం, నాటి నుండి నేటి వరకు పోరాడుతూనే ఉందన్నారు.రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం



ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ అమలుకు నోచుకోలేదని, రాష్ట్రంలో మైన్, వైన్, ల్యాండ్, శాండు మాఫియా కొనసాగుతుందని పాలక పార్టీలు ఏవైనా తమ చర్యలు యధావిధిగా కొనసాగిస్తున్నాయన్నారు. ప్రాజెక్టుల పూర్తి, పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారించడం లేదని, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గానికి వేతనాల పెంపు, బకాయిల చెల్లింపులు, ఉద్యోగ భద్రత, కనీస వేతన చట్టం, అమలులో తీవ్ర జాప్యం జరుగుతున్నదని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ పై దాటవేత వైఖరి అవలంబిస్తున్నదన్నారు.రాష్ట్ర విభజన సందర్భంగా ఏర్పాటైన శివరామకృష్ణ కమిటీ సిఫారసులు పరిగణనలోకి తీసుకుని అభివృద్ధిని వికేంద్రీకరించాలని, అన్ని విధాల దగా పడ్డ రాయలసీమలో తెలంగాణా తరహా ఉద్యమం తలెత్తకుండా ఉండాలంటే రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి తాగునీరు అందించేందుకు నిధులు నికర జలాలను కేటాయించ కుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు డోన్ పట్టణంలో ఈ నెల 30, 31న జరిగే సీపీఐ రెండవ మహాసభల్లో నంద్యాల జిల్లా




సమగ్ర అభివృద్ధిపై చర్చించి భవిష్యత్ కార్యచరణ తీసుకునేందుకు వేదిక కానుందని అన్నారు. ఈ మహాసభల విజయవంతం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు, మేధావులు, రాజకీయ ప్రముఖులు, ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, రైతులు అందరూ స్వచ్ఛందంగా తమ ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించి మహాసభల విజయవంతనికి తోడ్పాటు అందించాలని కోరారు.

---

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మైలేరి సురేఖ నియామకం.



**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జూలై 17 :** ఆళ్ళగడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మైలేరి సురేఖ ను ఎంపిక చేసినట్లుగా కూటమి ప్రభుత్వం సామాజిక మాధ్యమం ద్వారా ప్రకటనను విడుదల చేసింది. తాజాగా ప్రకటించిన ఏఎంసీ చైర్మన్ పదవుల్లో ఆళ్ళగడ్డ జనసేన తరపున మైలేరి సురేఖ కు దక్కింది. మైలేరి సురేఖ కు పదవి రావడంతో కూటమి నాయకులు , కార్యకర్తలు , బంధువులు , అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు తెలుపుతున్నారు.

# డిజిటల్ సైన్ కోసం మూడు సంవత్సరాలుగా విసిగివేసారిన రైతన్న.

## శిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయానికి హైకోర్టు నోటీసులు జారీ.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జులై 17:** రెవిన్యూ రికార్డులు అంటే పూర్తిగా అవగాహన లేని ఓ రైతు ఓ చిన్నపాటి సంతకం కోసం శిరివెళ్ల రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి విసిగి వేసారి మూడు సంవత్సరాలుగా దగాపడ్డ అన్నదాత స్థానికంగా న్యాయం జరగదని భావించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించాడు. తన పొలం రెవెన్యూ రికార్డులపై డిజిటల్ సైన్ చేయలేదని వకీలు ద్వారా హైకోర్టు న్యాయమూర్తికి వివరించారు. తన వద్ద పొలానికి సంబంధించిన రికార్డులు అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ వీఆర్ఓ నుంచి తహసిల్దార్ వరకు మూడు సంవత్సరాలుగా తిప్పుకుంటున్నారే గాని సమస్య పరిష్కరించడం లేదని బరువెక్కిన హృదయంతో రైతు గజ్జల వెంకటేశ్వర్లు కన్నీటిపర్వతం అయ్యారు. శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామంలోని తన పొలానికి దస్తావేజులు లింకు డాక్యుమెంట్ రికార్డులు సక్రమంగా ఉన్నాయని ఎన్నో సంవత్సరాలుగా అనుభవంలో ఉంటూ సాగు చేసుకుంటున్న పొలాన్ని ఎమ్మార్వో సంతకం లేకుండా చేశారని వివరించారు. రాజకీయ ఒత్తిళ్ల ప్రలోభావాలో కారణం అయ్యాయో తెలియదు గానీ రెవెన్యూ కార్యాలయం చుట్టూ మూడు సంవత్సరాలుగా తిరుగుతు ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులు న్యాయం చేయకపోగా పిల్లికి ప్రాణ సంఘటన ఎలుకకు చెలగాటం అన్న విధంగా కష్టాల్లో అన్న రైతును చూసి వెటకారంగా సమాధానం చెబుతూ హాస్యం వెలుగుతున్నారని అన్నారు. వీఆర్ వోలు ఎమ్మార్వో డి ఆర్ ఓ జేసీ, కలెక్టర్ తదితర రెవెన్యూ అధికారులకు తన సమస్యను వివరించి న్యాయం చేయమని అడిగామని అన్నారు. అయితే శిరివెళ్ల రెవెన్యూ కార్యాలయంలో విఆర్ఓ గాని ఎమ్మార్వో గాని బాధ్యతగల వృత్తిలో ఉంటూ తమ పని కాదు అన్న





విధంగా ప్రవర్తిస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక గ్రామ మరియు మండల రెవెన్యూ అధికారులు చేయాల్సిన పని చేయకుండా సంవత్సరాల తరబడి కాలయాపన చేస్తూ న్యాయ న్యాయాలు విచారించకుండా రికార్డులు సక్రమంగా నిర్వర్తించకుండా తనకు మొండి చేతులు చూపించడంతో హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందన్నారు. రెవెన్యూ రికార్డులు దస్తావేజులు అన్ని సక్రమంగా ఉన్నప్పటికీ తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అరకొరగా ఉన్న వారసత్వపు ఆస్తులకు ఎంతగా ఇబ్బంది పెడుతున్నారో అర్థం చేసుకోవాలని అన్నారు. శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామ పరిధిలోని సర్వే నెంబరు. 1040 లో 3 ఎకరాల భూమిని వన్ బి, అడంగల్ వంటి రెవెన్యూ రికార్డులలో డిజిటల్ సైన్ లేకుండా చేశారని అన్నారు. అమరావతి లోని హైకోర్టు నుండి శిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయానికి గత మూడు రోజుల క్రితం సంజాయిషీ నోటీసులు వచ్చినప్పటికీ తనకు ఇంకా న్యాయం జరగలేదని రైతు గజ్జల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శిరివెళ్ల తాసిల్దార్ కార్యాలయ పరిధిలోని విఆర్ఓ మరియు తాసిల్దార్ హైకోర్టు ఆదేశాలను అమలుపరిచి తన రెవెన్యూ రికార్డులపై డిజిటల్ సైన్ చేస్తారా లేక మరింత జాప్యం చేసి ఇబ్బందులకు గురి చేస్తారో వేచి చూడాలన్న అభిప్రాయాన్ని బరువెక్కిన హృదయంతో రైతు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# దళిత దివ్యాంగుని భూమిపై కన్నేసిన ఆక్రమదారులు..!

...న్యాయం చేయాలని మీడియా ముందు వేడుకున్న వికలాంగుడు.

...జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ న్యాయం చేయండి.

...అక్రమదారులకు ఈ నెల 18 న భూమి ఇస్తామని నోటీసులు.

...అధికారులు విచారణ చేసి న్యాయం చేయండి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 17:**

ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం చిన్న కంబలూరు గ్రామానికి చెందిన వికలాంగుడైన సుధాకర్ భూమి అక్రమదారులకు వెళ్లకుండా న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నారు. నంద్యాల పట్టణంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన తన భూమిని అక్రమదారులకు అప్పగించకుండా కాపాడాలని వేడుకున్నారు. ఈ నెల 18 న అక్రమదారులకు భూమిని స్వాధీనం చేసేందుకు అధికారులు తనకు నోటీసు ఇచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం మండలం చిన్నకంబలూరుకు చెందిన వికలాంగుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం 2006 లో డి పట్టా భూమి 3 ఎకరాలు ఇచ్చిందన్నారు. కొందరు అక్రమదరులు నా భూమిని కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపించారు. గతంలో నంద్యాల ఆర్డీఓ గా పనిచేసిన మాధవీ లత వద్దకు వెళ్లి తమ వద్ద ఉన్న పూర్తి ఆధారాలు చూపించడంతో విచారణ చేసి ఈ భూమి పై హక్కులు ఎవరికి లేదని సుధాకర్ కి చెందుతుందని ప్రొసీడింగ్ ఇచ్చారని ఆధారాలు చూపించారు. నా భూమిపై కన్నేసిన బోయ చంద్రుడు తండ్రి చెన్నప్ప, వైఫ్ ఆఫ్ కె .నారాయణ భార్య కొమ్మ మాధవి, నడిపి రామాంజనేయులు భార్య నడిపి హుస్సేనమ్మ , బాల ఉషెనమ్మ , బాల రామాంజనేయులు భార్య బాల హుస్సేనమ్మ , వరలక్ష్మమ్మ పెద్ద రామాంజనేయులు అను ఈ ఐదు మంది నేను పొలం దగ్గరకి వెళ్ళితే చంపుతా ము, అని దౌర్జన్యం చేస్తున్నారు.. పది సంవత్సరాల నుండి వికలాంగుడ నైనా నా మీద దాడి చేస్తూ. నానా దుర్భసలాడుతూ శారీరకంగా మానసికంగా హింసిస్తున్నారు

నారాయణ,బాల ఆంజనేయులు,నడిపి ఆంజనేయులు,రామచంద్రయ్యా,చంద్రుడు అప్పట్లో సివిల్ కోర్టులో కేసు వేశారన్నారు. కోర్టుకు తమ వద్ద ఉన్న ఆధారాలు చూపించానన్నారు. కోర్టుకు వారు రాకపోవడంతో డిస్మిస్ చేశారని పేర్కొన్నారు. అర్.ఓ.అర్ కేసులో 20 సార్లు నోటీసులు ఇచ్చారు కానీ రెవెన్యూ అధికారులు కాలయాపన చేశారని ఆరోపించారు. అక్రమదారులు 2004 లో మాకు పట్టాలు వచ్చాయని చెపుతున్నారు కానీ గతంలో ఆర్డీఓ విచారణ సమయంలో పట్టాలు ఉన్నాయని ఎందుకు చెప్పలేదన్నారు. భూమికి సంబంధించి పన్నులు కడుతున్నారని ఇతర పథకాలు పొందుతున్నారని అన్నారు. వికలాంగునికి న్యాయం చేయకుండా అక్రమదారులకు ఈ నెల 18 న భూమిని స్వాధీనం చేస్తున్నామని నోటీసులు ఇచ్చారన్నారు. నా కుటుంబం నాశనం అవుతుంది,ముగ్గురు పిల్లలు ఉన్నారు,వికలాంగునికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ న్యాయం చేయాలని కోరారు. అధికారులు విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు.

# కే సి కెనాల్ గంగమ్మకు జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల జులై 17:**

సిరివెళ్ల మండలం 16వ లాక్ నుండి గోవిందపల్లె మరియు యర్రగుంట్ల దిగువన ఉన్న గ్రామాల రైతులకు కేసీ కెనాల్ కు గంగమ్మ కు జల హారతులు ఇచ్చి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నీటిని విడుదల చేశారు. గత వైసిపి ప్రభుత్వం రాయలసీమను రతనాలసీమగా తీర్చిదిద్దుతానని చెప్పి రైతులను మోసం చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం. ఎన్డీఏ ప్రభుత్వం చంద్రబాబు నాయుడు రైతులు బాగుపడాలని వారికోసం సకాలంలో నీటిని అందించేలాగా చేస్తున్నారు అని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. ఎవరో చంద్రబాబు నాయుడు వస్తే వర్షాలు పడవు అని మాట్లాడారు. ఇప్పుడు సకాలంలో వర్షం పడడమే కాకుండా రైతులందరికీ చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తున్నా ప్రభుత్వం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని భూమా అఖిలప్రియ అన్నారు.





కేసీ కెనాల్. తెలుగు గంగ ఎస్సార్ బీసీ ప్రతి ఒక్క కాలువలు నీటితో నిండుగా ఉన్నాయని అధికారులందరూ అప్రమంతంగా ఉండి రైతులకు నీరు వెళ్లే లాగా చూడాలని. ఎక్కడైనా మీకు స్టాఫ్ తక్కువగా ఉంటే ఉన్నతాధికారులకు చెప్పి చేపించుకోవాలి. రైతులు ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అధికారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సూచించారు. ఆళ్లగడ్డ తాలూకా రైతులు ఇప్పుడు ఎక్కువగా మినుము వేశారని నీరు ఉన్నప్పుడే ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని. రెండవ పంట ఏమి వేయాలని డబ్ల్యూ యుఏలు చైర్మన్లు నీటి సంఘాల నాయకులు. అగ్రికల్చర్ అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేసుకొని రైతులకు తెలియజేస్తామని ఏ రైతు కూడా నీరు అందక నష్టపోకూడదని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

# గిరిజన ఆశ్రమం పాఠశాలను తనిఖీ చేసిన డి టి డబ్ల్యూ ఓ.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 17:** మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి (డి టి డబ్ల్యూ ఓ) గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం అల్పాహారము మరియు భోజనం విద్యార్థులకు అందజేస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్యం త్రాగునీరు తదితర అంశాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం సత్యాలు ను ఆదేశించారు. పాఠశాలకు సంబంధించి పలు రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన కొందరు ఉపాధ్యాయుల విద్యాబోధన కు సంబంధించి తరగతి గదుల్లో బోధించే విధానాన్ని పరిశీలించినట్లు తెలిపారు. అనంతరం సత్యాలు మరియు ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు.

# పాణ్యం సిమెంట్స్ జూనియర్ కాలేజ్ పునః ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే కాటసాని





**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 17:** బేతంచెర్లలో పాణ్యం సిమెంట్స్ జూనియర్ కాలేజ్ పునఃప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాణ్యం మాజీ ఎమ్మెల్యే, పాణ్యం సిమెంట్స్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరై,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గననాగభూషణంరెడ్డి,బాబుల్ రెడ్డి,రుద్రవరం నారాయణ,వాల్మీకి సంఘం నాయకులు మురళి,పాణ్యం సిమెంట్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ , అడ్వైజర్ జి.భూపాల్ రెడ్డి, కాలేజ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ రైతుబిడ్డ సీఎం చంద్రబాబు నాయుడు.

సిద్దేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలి.

సుపరిపాలనలో తొలి అడుగుకు విశేష స్పందన.

సీఎం చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదములు. -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 17:**

రైతుల కష్టం, నష్టం తెలిసిన నాయకుడుగా రైతులను ఆదుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళుతూ, పెండింగ్ లో ఉన్న రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి నిధులు విడుదల చేసి, రాయలసీమ రైతుబిడ్డగా నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల వద్ద ఉన్న ఎత్తిపోతల పథకం హెచ్ ఎన్ ఎస్ ఎస్ నుంచి దిగువకు మూడు పంపుల ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఏర్పాటు చేసిన రైతు సమావేశంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం రాయలసీమ ప్రజలను పట్టించుకోలేదని, రాయలసీమ రైతులను విస్మరించదని ఆమె ఆరోపించారు. అందువల్లే రాయలసీమ ప్రజలు వైసీపికి తగిన గుణపాఠం చెప్పారన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా రాయలసీమ లో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు సీఎం చంద్రబాబు మల్యాల వద్ద నుంచి నీరు విడుదల చేశారని ఆమె అన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీరు అందాలంటే కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేయాలని, గుండ్రేవుల రిజర్వాయర్ కెపాసిటి పెంచి నిర్మాణం చేయాలని, రాయలసీమ రైతులసాగు, తాగునీటి కోసం అదనపు కొత్త రిజర్వాయర్లు మంజూరు చేయాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబును అభ్యర్థించారు. కుంగినా ఇదేళ్ళుగా పట్టించుకోని అలగనూరు రిజర్వాయర్ కు, ఆర్ డి ఎస్ ప్రాజెక్టు నిర్మాణం పనులకు, వేదవతి ప్రాజెక్టు నిర్మాణంకు, గోరుకల్లు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నంద్యాల జిల్లా ప్రజలతరుపున ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపారు. సుపరిపాలనలో – తొలిఅడుగులో భాగంగా నంద్యాల జిల్లా ఇంటింటికి వెళుతున్నామని ఉమ్మడి ప్రభుత్వం నుంచి లబ్ది పొందిన ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ప్రజల నుంచి విశేష స్పందన ఉందని ముఖ్యమంత్రి కి ఆమె వివరించారు.



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 18 జులై 2025

# నంద్యాలను సుందరనగరంలా తీర్చిదిద్దాలంటే ప్రజలు సహకరించాలి.!

... 120 మైక్రాన్ లోపు ప్లాస్టిక్ కవర్లు నిషేధించాలి.

...బంగారు కుటుంబాలకు అందరి సహకారం అవసరం.

...మూగ జీవాలు ప్లాస్టిక్ భారిన పడకుండా కాపాడుకుందాం.

....ఇళ్ల ముందు చల్లే పేడ రంగులు విక్రయిస్తే చర్యలు తప్పవు.

...శుభకార్యాలకు సంఘమిత్ర సహకారంతో స్టీల్ కంచాలు,గ్లాసులు ఉచితంగా అందిస్తున్నారు.

...ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలి.

...ప్రజల సహకారంతో తాడిపత్రిలో ప్లాస్టిక్ నిషేధం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17:**
రాష్ట్రంలో ప్రతి నగరం సుందర నగరం లా తీర్చిదిద్దాలంటే ప్రజలు,వ్యాపారుల సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శేషన్న అభిప్రాయపడ్డారు. నంద్యాల పట్టణంలోని జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్డగాళ్ల మల్లికార్జున ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ నివారణ పై నిర్వహించిన సమావేశానికి పొల్యూషన్ బోర్డ్ అధికారి కిషోర్,మున్సిపల్ కమిషనర్ శేషన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నగరాలు సుందర నగరంలా తీర్చిదిద్దాలంటే ప్రజలు, వ్యాపారులు సహకరించాలని కోరారు.ప్రధానంగా ప్రజల ఆలోచనవిధానంలో మార్పురావాలన్నారు.ప్లాస్టిక్ వద్దు...బట్టసంచులు ముద్దు అనే విధంగా ప్రజల్లో మార్పు వస్తె ప్లాస్టిక్ వాడకం తగ్గించవచ్చు అన్నారు.120 మైక్రాన్ లోపు ప్లాస్టిక్ కవర్లు వ్యాపారులు విక్రయించవద్దని అన్నారు.పూర్వకాలంలో పెద్దలు సరుకులు,పండ్లు,కూరగాయలు బట్ట సంచుల్లో తెచ్చుకునేవారని గుర్తుచేశారు.మూగ జీవాలు సైతం



ఆహారంగా గడ్డి తినేవని,ప్రస్తుతం ప్లాస్టిక్ కవర్లు తిని అనారోగ్యాల భారిన పడుతున్నాయని అన్నారు.అప్పట్లో అంబాసడర్ కారు,బుల్లెట్ వాహనాలు ఎంతో పటిష్ఠంగా ఉండేవని,నేడు అవికూడా ప్లాస్టిక్ తో తయారుచేయడంతో నాణ్యత లేకుండా పోయిందన్నారు.ప్లాస్టిక్ నివారించేందుకు ప్రభుత్వం వినుత ఆలోచనకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ప్లాస్టిక్ నివారించేందుకు బయో ట్రేడ్ కవర్లను అందుబాటులోకి తెస్తుందని అన్నారు.నంద్యాల పట్టణంలో దాదాపు 66 వేల కుటుంబాలు నివసిస్తున్నాయని,ఆ కుటుంబాల్లో 70 శాతం మందికి ప్రభుత్వం ఒకొక్క ఇంటికి 5 కేజీలు పట్టే విధంగా ఉండే బట్ట సంచి ఉచితంగా ఇస్తుందని వాటిలో సరుకులు,పండ్లు తీసుకొని పోతే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించవచ్చని అన్నారు.శుభకార్యాలలో ప్లాస్టిక్ నివారణలో భాగంగా సంఘమిత్ర గత ఏడాది నుంచి స్టీలు పళ్ళాలు,గ్లాసులు వాడుకొని ఇచ్చే విధంగా ఉచితంగా ఇస్తుందని శుభకార్యాలు చేసేవారి సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహా కుంభమేళాలో సైతం నంద్యాల నుంచి 4500 స్టీలు పల్యాలు,1000 బట్ట సంచులు పంపించిన విషయాన్ని గుర్తుచేశారు.ఇళ్ల ముందు కల్యాపులు చల్లే పేడ రంగులు విక్రయిస్తే చర్యలు తప్పవని,వ్యాపారులు సైతం పేద రంగులు నిషేధిస్తున్నామని ప్రకటించారు.ప్రభుత్వం వినుత ఆలోచనకు శ్రీకారం చుట్టిన దిశలో భాగంగా స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమం దిగ్విజయంగా పి.4 లో ప్రజలను భాగస్వామ్యం చేస్తుందని అన్నారు.పూర్వకాలంలో రాముడు పాలించిన కాలంలో ధర్మం నాలుగు పాదాల్లో నడిచిందని,మంచి రాజు కావడంతో ధర్మం అలా నడిచింది రాజకీయనాయకులకు చురకలు వేశారు.యుగాలు మారిపోయాయి,ప్రజల ఆలోచనలు మారిపోయాయి అన్నారు.ఉమ్మడికుంబాలు పోయి ,సింగిల్ కుటుంబాలు చూస్తున్నామని అన్నారు.సహాయం చేసే గుణం మరిచిపోవడంతో మానవ విలువలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.మానవత్వ విలువలు కాపాడటానికి ప్రభుత్వం ఆదరణ,తోడ్పాటు అవసరమని పి 4 కార్యక్రమం చేపట్టిందని అన్నారు.ఉన్నవారు.. లేనివారికి డబ్బు పరంగా కాకుండా సహాయం చేసేవిధంగా చూసే కార్యక్రమం చేస్తుందని అన్నారు.నంద్యాల పట్టణంలో 4075 మంది లేనివారిగా గుర్తించమని అన్నారు.ప్రజలు అన్యాయం, అక్రమాలు, బాధల నుంచి విముక్తి లభించే విధంగా సేవా చేసే సహాయంతో బంగారు కుటుంబాలు అవుతాయన్నారు. సేవచేసే గుణం ప్రతిఒక్కరి లో కలగాలన్నారు. తాడిపత్రిలో ప్రజలందరి సహకారంతో ప్లాస్టిక్ కవర్లు నిషేధించారన్నారు.ప్రజలు,వ్యాపారుల సహకారం ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు.ఈ సందర్భంగా శ్రావణ్ దంతవైద్యులు మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులకు మా నాన్న జ్ఞాపకార్థం ప్రతి అసోసియేషన్ సభ్యులకు ఉచితంగా ఓ పి తో పాటు




మందులకు 20 శాతం రాయితీ ఇస్తానని ప్రకటించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ శేషన్న,పొల్యూషన్ బోర్డ్ అధికారి కిషోర్,అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ ,శానిటరీ అధికారులు మురళి,లక్ష్మీనారాయణ,శివ ప్రసాద్ రెడ్డి, డి.ఈ.రసూల్ ,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పబ్బతి వేణు లతో పాటు కె.ఎస్.కె.న్యూస్ ప్రతినిధి కంభం సతీష్ కుమార్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ప్రసాద్,అల్లురయ్య,శ్రీనివాసులు,వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వేతనం అడిగితే టర్మినేషన్ లెటర్ ఇవ్వడం అన్యాయం. సీఐటీయూ నేతలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17:ఐ** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంవోయూ ప్రకారం వేతనాలు 18,600 ఇవ్వాలని శాంతియుతంగా నిరసన తెలియజేసిన సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్లైన ఎన్ చెన్నయ్య నాగన్న ను అక్రమంగా తొలగించడం అన్యాయమని సి ఐ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ఏసురత్నం ఏ.నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వి.బాల వెంకట్ లు అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ సూపర్వైజర్లు విధులు బహిష్కరించి ఆసుపత్రి ఆవరణంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ నిరసన దీక్షకు నాగన్న అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఈగల్ హంటర్ అనే సంస్థ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డ్స్ ను దోచుకుని తింటున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూ ప్రకారం వేతనం ఇవ్వమని సర్కులర్ జారీ చేసిన కాంట్రాక్టర్ కార్మికులను వేతనాలు పెంచమని అడిగితే అందుకు నాయకత్వం వహించిన వాళ్లను బెదిరిస్తూ పర్మిషన్ లెటర్ ఎట్లా ఇస్తాడని ప్రశ్నించారు. గత 12 సంవత్సరాల నుండి విధుల పట్ల అంకితభావంతో ఆసుపత్రి లోని రోగులతో సమన్వయంతో పనిచేస్తున్నారని కేవలము వేతనాలు ఎంవోయూ ప్రకారం ఇవ్వమని అడిగితే ఉద్యోగాల నుంచి తీసేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.అంటే మీరు ఏజెన్సీ ఎనిమిది వేలు ఇస్తే తీసుకోవాలా అని యాజమాన్యాన్ని నిలదీశారు. 45 మంది చేయాల్సి పనిని 37 మందితో చేయిస్తున్నారే అప్పుడు కనపడలేదా టెర్మినేటర్ లెటర్లు అంటూ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మిగిలిన 8 మంది వేతనాలను ఎవ్వరు తింటున్నారని ప్రశ్నించారు. వేతనాలు ఎవరు తింటున్నారో నెగ్గ తేల్చాలని, కార్మికులు కు ఈ.ఎస్.ఐ పిఎఫ్ సక్రమంగా చెల్లించలేని స్థితిలో ఈ కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నాడని విమర్శించారు.కార్మికుల హక్కులు ఏమైనా అడిగితే వాళ్లను బెదిరించి ఉద్యోగాల్లో నుంచి తీసివేయటం వాళ్ళ కుటుంబాలను రోడ్లపాలు చేయడం వీరికి సర్వసాధారణమైందన్నారు. ఇలాంటి ఈగల్ హంటర్ అనే కాంట్రాక్టర్ మాత్రం రెండు ఉద్యోగాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడన్నారు. ఇక్కడేమో తక్కువ వేతనం రూ. 8,300 ఇస్తూ చేతులు దులుపుకుంటున్నాడని ఇది ఎంత వరకు సబబని, ప్రభుత్వ అధికారులు గుర్తించాలని వారు కోరారు.ఎవరైతే వాళ్ల అడుగులకు మడుగులుతుతారో వాళ్లకు మాత్రం రెండు ఉద్యోగాలు కల్పించి గవర్నమెంట్ హాస్పిటల్లోను, మెడికల్ కళాశాలలోను రెండు ఉద్యోగాలు పని చేయించుకుంటున్నారని ఆరోపించారు.ఇది సరైన పద్ధతి కాదని, జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని విధుల్లో నుంచి తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో శానిటేషన్ కార్మికులను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు నాగన్న చెన్నయ్య బాలయ్య ఆది రమణ నరేష్ శ్రీను, జయరాజు, హైమావతి లతా తో పాటు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నంద్యాల మెడికల్ కళాశాల సెక్యూరిటీ కార్మికులు పాల్గొన్నారు.ఐ

## ఘనంగా తపాలా ఉద్యోగుల ద్వైవార్షిక మహాసభలు.




**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 17:** ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంగం 14వ రాష్ట్ర ద్వైవార్షిక మహాసభల ను ఘనంగా నిర్వహించారు. విజయవాడ సర్కిల్ పరిధిలోని నంద్యాల జిల్లా,చాబోలు గ్రామం లోని ఏ ఎస్ ఆర్ పంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఆల్ ఇండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల సంగం అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ఎస్ ఎస్ మహాదేవయ్య, సి కే సుబ్రమని, రాష్ట్రనాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర డివిజన్ అధ్యక్షులు గా కృష్ణయ్య, రాష్ట్ర కార్యదర్శిగా మర్రెడ్డి, కోశాధికారిగా పి వి నారాయణలను ఎన్నుకున్నారు. రాష్ట్ర మహిళా సంఘం సభ్యుల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిస్కారానికి కృషిచేస్తామని తెలిపారు. అలాగే ఎనిమిదవ వేతన కమిటీ లో జి డి ఎస్ లను చేర్చడం సమస్యలపై చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర అడ హాక్ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, కన్వినర్ జమాల్ బాషా, స్పర్జన్ రాజు, నంద్యాల డివిజన్ కార్యదర్శి శశికుమార్,డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, నలుమూలల నుండి విచ్చేసిన తపాలా ఉద్యోగులు భారీగా పాల్గొనడం జరిగింది.

# కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవం కాపాడండి.!

...కూటమి ప్రభుత్వంలో బిజెపి కి రావాల్సిన వాటా వచ్చేలా చూడండి.

...స్థానిక సంస్థల్లో బిజెపి కి రావాల్సిన మా కోటా కేటాయించండి.

... బిజెపి పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలకు మిత్రపక్షంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడండి.

....ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు వినతిపత్రం అందించిన అభిరుచి మధు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 17:**
కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవం టీడీపీ నేతలు ఇచ్చే విధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు వినతిపత్రం ఇచ్చారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మల్యాల ఎత్తిపోతల జల హారతి కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రిని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటమిప్రభుత్వం అధికారంలోకి రావడానికి బిజెపి నాయకులు ఎంతో సహకరించారని ,కూటమి ప్రభుత్వంలో బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవం ఇచ్చే విధంగా చూడాలని కోరారు.కూటమి ప్రభుత్వంలో బిజెపి కి రావాల్సిన వాటా వచ్చేవిధంగా చూడాలని కోరారు.ఎన్నికల సమయం నుంచి స్థానిక నేతలు బిజెపి నాయకులను విస్మరిస్తూ ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమాలకు పిలవకుండా ఉన్నారని,అన్ని కార్యక్రమాల్లో బిజెపి భాగస్వామ్యం ఉండేలా చూడాలని కోరారు.స్థానిక సంస్థల్లో బిజెపికి రావాల్సిన సీట్ల కోటాను కేటాయించాలని కోరారు.జిల్లా లో బిజెపి బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలకు మిత్ర పక్షంగా ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరారు.జిల్లాల్లో మంత్రులు,ఎంపీ లు, ఎమ్మెల్యే లు బిజెపి నాయకులను విస్మరించకుండా సూచనలు ఇవ్వాలని కోరారు.ముఖ్యమంత్రికి శాలువా కప్పి వినతి పత్రం అందించారు. బిజెపి నాయకులకు గుర్తింపు,గౌరవానికి భంగం కలగకుండా చూస్తానని అన్నారు.

## మల్యాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఘన స్వాగతం.









**ఆంధ్ర ప్రగతి నంద్యాల/నందికొట్కూరు, జూలై, 17 :**
నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు జలాలకు జలహారతి, నీటి సంఘాల ప్రతినిధులు, రైతులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు గురువారం ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ నుండి అల్లూరు మండలంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, నందికొట్కూరు, పాణ్యం, ఆళ్లగడ్డ, గుంతకల్లు శాసనసభ్యులు గిత్త జయసూర్య, గౌరుచరిత భూమా అఖిలప్రియ, గుమ్మనూరు జయరాం, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, పార్టీ నాయకులు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం హెలిప్యాడ్ నుండి మల్యాల లో హంద్రీనీవా సుజల స్రవంతి పంపింగ్ స్టేషన్ నుంచి నీటి విడుదల, కృష్ణా జలాలకు జలహారతి కార్యక్రమం, నీటి సంఘాల ప్రతినిధులతో ముఖాముఖి నిర్వహించే ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన బయలుదేరి వెళ్లారు. కార్యక్రమాలను ముగించుకొని తిరిగి సాయంత్రం అల్లూరు హెలిప్యాడ్ చేరుకున్న ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, డిఐజి ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల పార్లమెంటు సభ్యులు బైరెడ్డి శబరి, శాసనసభ్యులు జయసూర్య, బుడ్డా రాజశేఖరరెడ్డి, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి తదితరులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం హెలికాప్టర్లో ఓర్వకల్ ఎయిర్పోర్ట్ కు ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లారు.







# రాయలసీమకు సాగునీరివ్వడం సియం చంద్రబాబుకే సాధ్యం.

## రాబోయే రోజులలో ప్రతి ఎకరాకు సాగునీరు.





**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు మండలం మల్యాల, జూలై 17:** రాయలసీమ ప్రాంతాలకు సాగు నీరు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కే సాధ్యమని జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలం, మల్యాల ఎత్తిపోతల పథకం నుంచి కృష్ణా జలాలను హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముందుగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమవుతుందన్నారు. గతంలో ఎంతోమంది నాయకులు పరిపాలన చేశారని కానీ ఇది ఎవరి వల్ల సాధ్యం కాలేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 3890 కోట్ల రూపాయలు ఖర్చు చేసి554 కిలోమీటర్ల వరకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ విస్తరణ పనులు పూర్తి చేసి నీరు విడుదల చేయడం ప్రతి ఒక్కరూ గర్వించదగ్గ విషయమన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం సాగునీటి పట్ల రైతుల గురించి ఏమి పట్టించుకోలేదని ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాత్రింబవళ్లు కష్టపడి కాలువ విస్తరణ పనులు పూర్తిచేసి నేడు నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రజల క్షేమం కోరే ఇలాంటి మంచి ప్రభుత్వం పదికాలాల పాటు ఉండేటట్లు ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి సహకరించాలన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.... రాబోయే రోజులలో రాయలసీమ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతుల ముఖంలో చిరునవ్వు చూడడం జరుగుతుందన్నారు. గతంలో రైతుల గురించి ఎవరూ పట్టించుకునే నాధుడే లేరని కూటం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా జీవిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పండ్ల తోటల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో చెడిపోయిన రాష్ట్రాన్ని గాడిని పెట్టేందుకు సీఎం ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలన్నదే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారి ఉద్దేశం అన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం పించన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, సాగు, త్రాగునీటిపై దృష్టి సారించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య, మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనే ఉద్దేశంతో చెప్పిన మాట ప్రకారం పెన్షన్ మొత్తాన్ని పెంచి వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు మేలు చేయడం జరిగిందన్నారు. అవ్వ తాతలకు ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్లు వారి ఇంటి వద్దకు వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు.

తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒకొకరికి 13 వేల రూపాయల చొప్పున తల్లికి వందనం డబ్బులు తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నందికొట్కూరు మండలంలో మోడల్ స్కూల్, 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, ఎన్ఎండి ఫారూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, జేసి విష్ణు చరణ్, నీటి వినియోగదారు సంఘాల ప్రతినిధులు, రైతులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గతేడాది కూడా ఇద్దరు సిఎంల భేటీతో ఒరిగిందేమిటి

**బడాయి తప్ప పోలవరం,బనకచర్లపై చర్చలేవీ**

**చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారు**

**మీడియా సమావేశంలో అంబటి రాంబాబు**



అమరావతి,**జులై 17 ఆంధ్ర ప్రగతి** ఢిల్లీలో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చర్చిస్తారని చెప్పారు.. కొన్ని నిర్ణయాలు వస్తాయని అందరూ ఎదురు చూశారు.. కానీ ఈ సమావేశంలో అసలు ఏ ధమైన చర్చ జరగలేదు అని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. సీఎంల సమావేశంలో బనకచర్లపై అసలు ప్రస్తావనే లేదు.. వాళ్ళ పత్రికల్లోనే ఏపీలో ఒక రకంగా, తెలంగాణలో మరో రకంగా వచ్చింది.. చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడి బయటకు వచ్చాక ఉభయ రాష్ట్రాలు నాకు సమానమే అని ఒక స్టేట్మెంట్ ఇచ్చారు.. ఇరిగేషన్ మంత్రి రామానాయుడు కార్యాచరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తామన్నారు.. వాళ్ళ మాటలు వింటుంటే సీఎం చంద్రబాబు మోసపు మాటలు చెబుతున్నారని అనకతప్పదు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది 7- 7- 24న ప్రగతి భవన్ లో సమావేశమయ్యారు.. విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీ అయ్యామన్నారు.. త్వరలో కమిటీ- వేసి తేల్చేస్తామన్నారు.. ఇప్పటికి ఏడాది దాటింది.. మీరు సాధించింది ఏంటి అని అంబటి రాంబాబు ప్రశ్నించారు. ఇక, నీళ్లను రాయలసీమకు తీసుకెళ్లి సస్యశ్యామల చేద్దామన్న ఆలోచన చంద్రబాబు లేదని వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టిన ప్రాజెక్టులు తప్ప మీరు చేసిందేమీ లేదు.. పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకు వెళ్లాంటే 42 లెవెల్ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యం అవుతుంది.. ఇవాళ దాన్ని 41.15 కే చంద్రబాబు అంగీకరించారు.. ఇప్పుడు పోలవరం, బనకచర్లకి 42 నుంచి నీళ్లు ఎలా తీసుకువెళతారు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2027 వరకు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు.. అక్కడ పనులు మాత్రం ముందుకు వెళ్ళడం లేదు.. డయాఫ్రమ్ వాల్ చాలా ప్రధానమైంది.. 0.65 వెడల్పుతో వేయాల్సిన డయాఫ్రమ్ వాల్ 0.9 వెడల్పు లో వేస్తున్నారు.. ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రవర్తన సరినది కాదు.. ఆయనకు పోలవరం మీద అసలు ఇం- ట్రెస్ట్ లేదు.. ఆయన దృష్టి మొత్తం మొబలైజేషన్ ఫండ్ మీదే ఉందని మాజీ మంత్రి రాంబాబు ఆరోపించారు. ఎల్లో మీడియా, చంద్రబాబు.. రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. పోలవరం, బనకచర్ల మీదనే రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశమంటూ ఎల్లో మీడియా చాలా రోజులుగా హడావుడి చేశాయి.. తీరా చూస్తే అసలు దీనిమీద చర్చే జరగలేదని అంబటి రాంబాబు అన్నారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయాలని ఇలాంటి పనులు చేస్తున్నారు చంద్రబాబూ? అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు శాలువాలు కప్పి బయటకు వచ్చారు. రెండు రాష్ట్రాలూ నాకు సమానమంటూ బడాయి మాటలు చెప్పి వచ్చేశారు. మంత్రి రామానాయుడు మాత్రం కమిటీ- వేస్తున్నట్టు- చెప్పి మళ్లీ మోసం చేయాలని చూశారు. విభజన సమస్యల పరిష్కారం కోసం అంటూ గతంలో ఇద్దరు సీఎంలు కలిశారు. ఆ రోజు కూడా తెగ బడాయి మాటలు చెప్పారు. తీరా చూస్తే ఏమీ జరగలేదు. కానీ వారి ఎల్లో మీడియా మాత్రం ఆహాఓహో అంటూ జాకీలు లేపింది. రాయలసీమకు నీరు అందించే ఆలోచనే చంద్రబాబు కు లేదు. 14 ఏళ్లు సీఎంగా ఉన్న వ్యక్తి ఇంతకాలంలో రాయలసీమ కోసం ఒక్క పనైనా ఎందుకు చేయలేదు?. పోలవరంలో 42 మీటర్ల ఎత్తు ఉంటేనే బనకచర్లకు నీరు తీసుకెళ్లటానికి వీలవుతుంది. కానీ పోలవరాన్ని 41 మీటర్ల ఎత్తుకే ఆపేస్తే ఇక బనకచర్ల ఎలా సాధ్యం?. 2027కు పోలవరాన్ని పూర్తి చేస్తామని చంద్రబాబు చెప్పారు. కానీ ఆ స్థాయిలో పనులు జరగటం లేదని ఎల్లో మీడియానే రాసింది. డయాఫ్రం వాల్ నిర్మాణం1.6 మీటర్ల వెడల్పుతో వేయాల్సి ఉండగా కేవలం 0.9 మీటర్లకే వేస్తున్నారు. ఇది పోలవరం ప్రాజెక్టుకే అత్యంత ప్రమాదకరం.

# కూటమిపై బురదజల్లడమే జగన్ పని

## గతంలో చేసిన అకృత్యాలను మరచి విమర్శలు -జగన్ తీరుపై మండిపడ్డ హోంమంత్రి అనిత



విజయవాడ,**జులై 17 ఆంధ్ర ప్రగతి** కూటమి ప్రభుత్వంపై బురద చల్లాలని జగన్ చూస్తున్నారు అని హోం మంత్రి వంగలపూడి ఆరోపించారు. గతంలో చేసిన అకృత్యాలను మరచి అదేపనిగా జగన్, ఆయన అనుయాయులు విమర్శలు చేస్తున్నారని అనిత మండిపడ్డారు. ఈ మేరకు కృష్ణా జిల్లాలో పర్యటించిన హోం మంత్రి వంగలపూడి అనిత కీలక వ్యాఖ్యలు చేసింది. టీడీపీ ప్రతిపక్షంలో ఉండగా చంద్రబాబు పర్యటనలను అడ్డుకున్నది మీరు కదా?.. నా మీద ఎస్సీ ఎస్టీ కేసు పెట్టారు.. అవినీతి, అరాచకానికి మీరు విత్తనం వేశారు.. వివేకా హత్యతో ఆ విత్తనం పెరిగింది.. సినిమా డైలాగు బ్యానర్ లో వేస్తే తప్పుకాదు అంటున్నారు.. మరి, గతంలో పట్టాభి బోస్ డీకే అంటే ఎందుకు అరెస్ట్ చేశారు అని ప్రశ్నించారు. మా కార్యకర్తలకు పునకాలు వచాయి.. అందుకే టీడీపీ ఆఫీసుపై దాడి చేశారని అన్నారు.. బోస్ డీకే కూడా సినిమా డైలాగ్ కదా?.. రప్పా రప్పా అంటూ నరుకుతామంటే కేసులు పెట్టారా అని మంత్రి అనిత ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మా వాళ్ళు నా మాట వినరు అంటూ బెదిరిస్తున్నారా అని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పేర్ని నాని నోటికి వచ్చినట్లు- మాట్లాడుతున్నారు.. కుటుంబ సభ్యులను కూడా విమర్శిస్తున్నారు.. చీకటిలో వేసెయ్యలా.. చంద్రబాబు ఇంకా ఎంతకాలం బతుకుతాడు అంటున్నాడు.. వైసీపీ వాళు దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏం మాట్లాడినా చెల్లుబాటు- అవుతుందని అనుకుంటే ఎలా?.. గత ప్రభుత్వంలో పెట్టిన కేసులపై.. ఇప్పుడు నమోదు అవుతున్న కేసులపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి చేశారని జగన్ అంటున్నారు.. ఆయన ప్రశాంతి రెడ్డిని ఎలాంటి మాటలు అన్నారో గమనించారా అని అన్నారు. ప్రసన్న వ్యాఖ్యలను కోర్టు కూడా తప్పుబట్టింది.. సొంత చెల్లి కట్టుకున్న చీర గురించి మాట్లాడిన వ్యక్తి జగన్.. ఆయన నుంచి మంచిని ఆశించడం సరికాదు అని వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేసారు.

# స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలి.

**జులై 22న స్మార్ట్ మీటర్లను ను వ్యతిరేకిస్తూ భారీ సదస్సు.**

**ప్రజాసంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 17:** నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్ భగత్ సింగ్ గ్రంధాలయం నందు, ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి పట్టణ పౌరుల సంక్షేమ సంఘం నాయకులు పుల్లా నరసింహులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరుల సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్, యేసు రత్నం, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, క్రిస్టియన్ జేఏసీ ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ మన్యం జానయ్య, ముస్లిం జేఏసీ కన్వీనర్ అబ్బులైజ్, జమాతే ఇస్లామిక్ హిందూ కన్వీనర్ సమ్మద్, ఐ యు ఏం ఎల్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మౌలానా సలాం, సిపిఐ జిల్లా నాయకులు శ్రీనివాసులు, రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు మేకల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల మోహన్ రావు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వై నాగశేషులు, వెల్ఫేర్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి,అన్సర్, డిజిబుల్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డిపి మస్తాన్వలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, భగత్ సింగ్ గ్రంధాలయం చైర్మన్ శంకరయ్య, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి డి లక్ష్మణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాంబాబు, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ రామరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ నాగరాజు పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల పైన మోపిన ఇంధన సర్దుబాటు తదితర విద్యుత్ చార్జీల భారాలు రద్దు చేయాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది, గత సంవత్సరం ప్రజలపై వేసిన అదనపు భారాలు రూ, 15526 కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేసింది, స్మార్ట్ మీటర్ల బిగింపును తక్షణమే ఆపాలని, బిగించిన మీటర్లను వెంటనే తొలగించాలని తీర్మానించింది, పెంచిన విద్యుత్ సుంకన్ని తగ్గించాలని డిమాండ్ చేసింది, 2024 ఎ2025 సంవత్సరంలో అదనంగా వసూలు చేసిన రూ, 2787 కోట్లను వెంటనే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేసింది,ఈ డిమాండ్ల సాధన కోసం నంద్యాల పట్టణంలో లక్షల మంది విద్యుత్ వినియోగదారులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చింది. ఈనెల 22న నంద్యాల పట్టణంలో స్మాట్ మీటర్లను వ్యతిరేకిస్తూ భారీ సదస్సు, అలాగే జులై 23 నుంచి 29 వరకు ఇంటింట ప్రచారం,సంతకాల సేకరణ, జులై 30 నుంచి ఆగస్టు 4వ తేదీ వరకు విధులలో,కాలనీలలో సమావేశాలు ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయం ముందు భారీ ధర్నా ఉంటుందని ఈ యొక్క రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్వెడి ప్రసాద్ చింతలయ్య, ఎలక్ట్రిసిటీ రిటైర్డ్ ఏఈ రంగయ్య , డివైఎఫ్ఐ నాయకులు సాయి,వెంకటేశ్వర్లు, అంకమరాజు, క్రిస్టియన్ జేఏసీ పీటర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# లిక్కర్ కేసులో అసలు దోషి జగన్

## అందుకే ఎదురుదాడి విమర్శలు -మండిపడ్డ మాజీమంత్రి సోమిరెడ్డి



నెల్లూరు,**జులై 17 ఆంధ్ర ప్రగతి**

ఏపీ లిక్కర్ కేసులో అసలు బాస్ జగనేనని ప్రపంచానికి తెలిసిపోయిందని టిడిపి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ భయంతోనే జగన్ అతి క్రూర మనస్తత్వంతో వ్యవహారిస్తున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఘాటు విమర్శలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ డిప్రెషన్‌లో ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. 'సినిమాల్లో విలన్స్ నరికేయండి.. ఆ నా కొడుకుని అని అంటారు.. నువ్వు కూడా అదే డైలాగ్ చెబుతావా? ఇటువంటి వాళ్లని చూస్తే రాజకీయాల్లోకి ఎందుకొచ్చామా అనిపిస్తుందని అంటూ కామెంట్స్ చేశారు. టీడీపీ ముఖ్య నేతలు ఏమి చేశారని జైల్లకి పంపారని ప్రశ్నించారు. చంద్రబాబు ఇళ్లు, పార్టీ కార్యాలయంపై దాడులు ఎందుకు చేయించారని నిలదీశారు. జగన్ బుద్ధిమంతుడు.. తాము అరాచకవాదులమా అంటూ ఫైర్ అయ్యారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేశారని విమర్శించారు. 11 సీట్లతో ప్రజలు ఈడ్చికొట్టారు. అసెంబ్లీకి రావంటావా? రిజైన్ చేయి, మీ ఎమ్మెల్యేలతో రిజైన్ చేయించు. సిట్ కేసులో రూ.3200 కోట్లు ఎక్కడికి పోయాయో చెప్పు అంటూ సోమిరెడ్డి సవాల్ చేశారు. ఇన్ని కేసులు ఉన్నా నోరు మెదపవే. నీ మద్యం తాగించి 33 మందిని చంపేశావ్? లక్షల మందిని బెడ్ ఎక్కించావ్?' అంటూ జగన్‌పై సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అరాచక పాలన సాగించిన జగన ఇప్పుడు నీతులు పలుకుతున్నారని, మళ్లీ తమదే రాజ్యం అంటూ పోజులు కొడుతున్నారని మండిపడ్డారు. కలలో కూడా ప్రజాలు జగన్‌ను నమ్మరని అన్నారు.

# మచిలీపట్టణంలో ఉద్రిక్తత

## టిడిపి,వైకాపానేతల బాహాబాహీ

మచిలీపట్టణం,**జులై 17 ఆంధ్ర ప్రగతి**

కృష్ణా జిల్లా మచిలీపట్నంలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో.. రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు, శ్రేణులు నిరసనలకు పిలుపునిచ్చారు. పేర్ని నాని వ్యాఖ్యలను నిరసిస్తూ నిన్న ఆయన నివాసానికి సమీపంలో తెలుగు దేశం పార్టీ మహిళ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనలో చీపుళ్లతో పేర్ని కిట్టు-ను కొట్టారు. ఇక, నిన్న టీ-డీపీ ఆందోళనకు నిరసనగా నేడు వైసీపీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంత్రి కొల్లు రవీంద్ర నివాసరం దగ్గర నిరసన చేపట్టారు. మంత్రి ఇంటి దగ్గర కొల్లు చిత్రపటాన్ని వైసీపీ మహిళ విభాగం నేతలు చీపుళ్లతో కొట్టారు. దీనికి కౌంటర్ గా వైసీపీ నిరసనపై టీ-డీపీ మహిళా నేతలు రామానాయుడు పేట సెంటర్లో పేర్ని నాని దిష్టిబొమ్మ తగలబెట్టారు. దీంతో మచిలీపట్నంలో రాజకీయం వేడెక్కింది. పేర్ని నాని ఇంటి దగ్గర పోలీసులను భారీగా ఏర్పాటు- చేశారు.

# ఫేవరేట్ జట్టును ప్రకటించిన ఆకాశ్ చోప్రా

## గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీకి దక్కని చోటు








భారత మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత ఆకాశ్ చోప్రా తన బెస్ట్ భారత జట్టును ప్రకటించారు. టీమిండియా దిగ్గజ కెప్టెన్లు సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీలకు సైతం చోటు కల్పించలేదు. మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్‌ను సైతం పక్కనబెట్టి రవిచంద్రన్ అశ్విన్‌కు తుది జట్టులో చోటిచ్చాడు. ఆకాశ్ చోప్రా బెస్ట్ ప్లేయింగ్ 11 విషయానికి వస్తే.. కెప్టెన్‌గా విరాట్ కోహ్లీని ఎంపిక చేశాడు. కోహ్లీ సైతం టీమిండియా విజయవంతమైన కెప్టెన్‌లలో ఒకడు. అతని కెప్టెన్సీలో టీమిండియా 68 టెస్టుల్లో 40 గెలిచి, 17 మ్యాచుల్లో ఓడిపోయింది. మరో 11 టెస్టులు డ్రాగా ముగిశాయి. సునీల్ గవాస్కర్, వీరేంద్ర సెహ్వాగ్‌లకు ఓపెనింగ్ జోడీగా, మూడోస్థానానికి రాహుల్ ద్రవిడ్, నాలుగో నెంబర్‌లో సచిన్ టెండూల్కర్‌ను ఎంపిక చేశాడు.ఐదోస్థానంలో కెప్టెన్ విరాట్‌ను, వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్, ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌ను తీసుకోగా.. దిగ్గజ మాజీ స్పిన్నర్ అనిల్ కుంబ్లేతో పాటు ఫాస్ట్ బౌలర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, జహీర్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఆకాశ్ చోప్రా జట్టులో ఆరుగురు బ్యాట్స్‌మెన్, ఇద్దరు ఆల్ రౌండర్లు, ఓ స్పిన్నర్, ఇద్దరు ఆల్‌రౌండర్లుగా కపిల్ దేవ్, అశ్విన్‌నుఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఈ జట్టులో ఉన్న సెహ్వాగ్, సచిన్ సైతం బౌలింగ్ చేయగలరు. ప్రస్తుతం భారత జట్టులో ఆడుతున్న బుమ్రా, రిషబ్ పంత్‌కు మాత్రమే ఆకాశ్ చోప్రా చోటిచ్చాడు. ఇదిలా ఉండగా.. విరాట్, రోహిత్ శర్మ ఇద్దరు టెస్టులకు రిటైర్మెంట్ తర్వాత భారత జట్టు తొలిసారిగా ఇంగ్లండ్‌లో పర్యటిస్తున్నది. ఐదు టెస్టుల సిరీస్‌లో టీమిండియా 2-1 తేడాతో వెనుకబడింది. శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టు ఈ నెల 23 నుంచి ఇంగ్లండ్‌తో మాంచెస్టర్ వేదికగా నాలుగో టెస్టు ఆడనున్నది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన

## వెస్టిండిస్ విధ్వంసకర బ్యాట్స్‌మెన్ అండ్రి రస్సెల్




వెస్టిండిస్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వెస్టిండీస్‌తో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లు చివరి మ్యాచు లు కానున్నాయి. 37 ఏళ్ల రస్సెల్ ఐదు మ్యాచ్‌ల సిరీస్ కోసం జట్టులో చోటు దక్కిం చుకున్నాడు. జమైకాలోని సబీనా పార్క్‌లోని హోంగ్రౌండ్‌లో జరిగే తొలి రెండు మ్యాచులు ఆడి ఇంటరేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలుకను న్నాడు. విండీస్ క్రికెట్ రిటైర్మెంట్‌ను ధ్రువీకరిస్తూ పోస్ట్ చేసింది. 'దాని అర్థాన్ని పదాలు వివరించలేవు. వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో గర్వించదగ్గ విజయాలలో ఒకటి. నేను చిన్నప్పుడు ఈ స్థాయికి చేరుకుంటానని ఊహించలేదు. కానీ , మీరు క్రీడను ఎంత ఎక్కువగా ఆడటం, ప్రేమించడం ప్రారంభిస్తే మీరు ఏమి సాధించగలరో మీరు గ్రహిస్తారు. ఇది నన్ను మెరుగ్గా మారడానికి ప్రేరేపించింది ఎందుకంటే నేను మెరూన్ రంగులో ఒక ముద్ర వేయాలని, ఇతరులకు ప్రేరణగా మారాలని కోరుకున్నాను' అని రస్సెల్ పేర్కొన్నాడు. 'నేను వెస్టిండీస్ తరఫున ఆడటం ఇష్టపడతాను. నా కుటుంబం, స్నేహితుల ముందు ఇంట్లో ఆడడం నాకు చాలా ఇష్టం. నా ప్రతిభను ప్రదర్శించడానికి, మరింత ఉత్తమ ప్రదర్శన ఇవ్వడానికి అవకాశం లభిస్తుందికరేబియన్ నుంచి వచ్చే తదుపరి తరం క్రికెటర్లకు రోల్ మోడల్‌గా ఉంటూనే నా అంతర్జాతీయ కెరీర్‌ను ఉన్నతంగా ముగించాలనుకుంటున్నాను' అని పేర్కొన్నారు. రస్సెల్ 2019 నుంచి టీ20 స్పెషలిస్ట్ ప్లేయర్‌గా నిలిచాడు. వెస్టిండిస్ తరఫున 84 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. 22.00 సగటు, 163.08 స్ట్రైక్ రేట్‌తో 1,078 పరుగులు చేశాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 71 పరుగులు. 30.59 సగటుతో 61 వికెట్లు తీసుకోగా.. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 3/19. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు ఏడు నెలల ముందు రస్సెల్ రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇటీవలి కాలంలో రిటైర్మెంట్ ప్రకటించిన రెండో వెస్టిండీస్ విధ్వంసకరమైన ఆటగాడు రస్సెల్. ఇంతకు ముందు నికోలస్ పూరన్ సైతం రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక రస్సెల్ వెస్టిండిస్ తరఫున ఒక టెస్టు మాత్రమే ఆడాడు. 56 వన్డే మ్యాచులు ఆడి 27.21 సగటుతో 1,034 పరుగులు చేశాడు. నాలుగు హాఫ్ సెంచరీలు ఉండగా.. 92 నాటౌట్ అత్యుత్తమ స్కోరు. వన్డేల్లో 31.84 సగటుతో 70 వికెట్లు పడగొట్టాడు. అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 4/35. రస్సెల్ 2012, 2016లో ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లను గెలుచుకున్న వెస్టిండీస్ జట్టు సభ్యుల్లో ఒకడు. రస్సెల్ పలు టీ20 లీగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 561 మ్యాచ్‌ల్లో 26.39 సగటుతో 9,316 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 33 అర్ధ సెంచరీలు ఉన్నాయి. అత్యుత్తమ స్కోర్ 121 నాటౌట్. బౌలర్‌గా 25.85 సగటుతో 485 వికెట్లు పడగొట్టాడు. ఉత్తమ గణాంకాలు 5/15. ఇటీవల యూఎస్‌ఏ లాస్ ఏంజిల్స్ నైట్ రైడర్స్ (%బాూఖ=%) తరఫున మేజర్ క్రికెట్ లీగ్ (%మీూజ%)లో ఆడాడు. తొమ్మిది మ్యాచ్‌లు, ఎనిమిది ఇన్నింగ్స్‌లలో 25.20 సగటుతో 126 పరుగులు చేశాడు. బెస్ట్ స్కోర్ 65 నాటౌట్. 32.90 సగటుతో 10 వికెట్లు కూల్చగా.. 3/30 అత్యుత్తమ గణాంకాలు. అయితే ఈ జట్టు ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. పట్టికలో అట్టడుగున నిలిచింది.

# తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణం

## కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదిక



బెంగళూరు (ఆర్సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం సంచలన నివేదికను హైకోర్టుకు సమర్పించింది. ఈ రిపోర్ట్‌లో ఆర్సీబీని సిద్ధరామయ్య ప్రభుత్వం నిందించింది. తొక్కిసలాటకు ఆర్సీబీనే కారణమని పేర్కొంది. విజయోత్సవ పరేడ్ విషయంలో ఆర్సీబీ యాజమాన్యం ఏకపక్షంగా వ్యవహరించిందని ఆరోపించింది. పోలీసులను సంప్రదించకుండా పెద్ద ఎత్తున అభిమానులను ఈవెంట్‌కు ఆహ్వానించినట్లు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టులో నివేదిక సమర్పించింది. అయితే, ఈ రిపోర్ట్‌ను గోప్యంగా ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఈ నివేదిక గోప్యతకు ఎలాంటి చట్టపరమైన కారణాలు లేవని పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం సమర్పించిన రిపోర్ట్‌ను కోర్టు ఆదేశాల మేరకు బహిరంగంగా విడుదల చేశారు. విజయోత్సవ పరేడ్ కోసం ఆర్సీబీ యాజమాన్యం కేవలం సమాచారం మాత్రమే ఇచ్చిందని ప్రభుత్వం పేర్కొంది. నిబంధనల ప్రకారం ఈవెంట్‌కు ఎలాంటి అనుమతులూ కోరలేదని తెలిపింది. ఐపీఎల్‌లో విజయం అనంతరం ఆర్సీబీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో విక్టరీ పరేడ్ గురించి పోస్టు పెట్టినట్లు తెలిపింది. చిన్నస్వామి స్టేడియంలో జరిగే ఈ వేడుకకు ఉచిత ప్రవేశమని ప్రకటించింది. దీంతో స్టేడియం సామర్థ్యానికి మించి 3 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇలాంటి ఈవెంట్‌ల కోసం కనీసం ఏడు రోజుల ముందే అనుమతులు తీసుకోవాలని ప్రభుత్వం తన నివేదికలో పేర్కొంది. నిర్వాహకులు సరైన ప్రణాళికలు లేకపోవడం, సంబంధిత అధికారులకు ముందస్తు సమాచారం అందించడంలో విఫలం కావడం వల్లే తొక్కిసలాట జరిగిందని ప్రభుత్వం వెల్లడించింది.

# 5 వేల మందిని తొలగిస్తున్నాం

## లేఆఫ్స్ ప్రకటించిన ఇంటెల్




ప్రపంచవ్యాప్తంగా టెక్ ఉద్యోగాల కోత కొనసాగుతున్నది. ఆర్థిక అస్థిరతతో గ్లోబల్ మార్కెట్లలో ఒత్తిడి, లాభాల క్షీణత, ఏఐ వినియోగం పెరగడం.. వెరసి కంపెనీలు ఖర్చులు తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగిస్తున్నాయి. తాజాగా చిప్ తయారీ సంస్థ ఇంటెల్‌తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ వారంలో 5 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. కాగా, ఇంటెల్ 4 వేల మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించనున్నట్లు ఇటీవలే అంచనాలు వెలువడిన విషయం తెలిసిందే. అయితే, 4 వేల మంది కాదని, 5 వేల మందిని తొలగిస్తున్నట్లు సంస్థ తాజాగా ప్రకటించింది. ఈ వారంలోనే అమెరికా వ్యాప్తంగా తొలగింపులు ఉంటాయని స్పష్టం చేసింది. ఖర్చులు తగ్గించుకోవడంలో భాగంగా లే ఆఫ్‌లు అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. ఒరెగాన్, కాలిఫోర్నియాలో ఎక్కువగా తొలగింపులు ఉంటాయని పేర్కొంది. ఇందులో కాలిఫోర్నియా ఆఫీస్ నుంచి 1,935 మంది, ఒరెగాన్ యూనిట్ నుంచి 2,392 మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నట్లు తెలిసింది. అరిజోనా కార్యాలయం నుంచి 696 మందిపై వేటు పడనున్నట్లు సమాచారం. ఈ ఏడాది మార్చిలో ఇంటెల్ కొత్త సీఈఓగా లిప్–బు టాన్‌బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఆయన ఆధ్వర్యంలో భారీ పునర్వ్యవస్థీకరణ చేపడుతున్న ఇంటెల్, తన ఉద్యోగుల్లో 20 శాతానికి పైగా తొలగించాలని యోచిస్తోంది. భాగంగానే లేఆఫ్స్‌ను ప్రకటించి

# స్వల్ప నష్టాల్లో స్టాక్‌మార్కెట్లు




భారత్‌తో ఇండోనేసియా తరహా వాణిజ్యం ఒప్పందం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడం మదు పర్లను కలవరపెడుతోంది. అలా అయితే దేశీయ తయారీ రంగానికి ఇబ్బందులు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే రష్యాతో వ్యాపారం చేస్తే వంద శాతం సుంకాలు విధిస్తామని భారత్, చైనాలకు నాటో దేశాలు హెచ్చరికలు చేయడం కూడా మర్కెట్లను కలవరపరుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో కదలాడుతున్నాయి ముగింపు (82, 634)తో పోల్చుకుంటే గురువారం ఉదయం వంద పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల బాట పట్టింది. ఒక దశలో దాదాపు 100 పాయింట్లు కోల్పయి 82, 532 వద్ద కనిష్టానికి చేరింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 69 పాయింట్ల నష్టంతో 82, 565 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 22 పాయింట్ల నష్టంతో 25, 189 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో బ్లూ స్టార్, ఏంజెల్ వన్, ప్రెస్టీజ్ ఎస్టేట్, సోనా బీఎల్‌డబ్ల్యూ, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనియన్ బ్యాంక్, మ్యాక్స్ ఫైనాన్సియల్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ, ఇండియన్ బ్యాంక్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 5 పాయింట్ల స్వల్ప నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 73 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.83గా ఉంది.

# టెక్ మహీంద్రా లాభం రూ.1,140 కోట్లు




న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26)లో జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికం (క్యూ1)లో టెక్ మహీంద్రా ఏకీకృత నికర లాభం రూ.1,140.60 కోట్లుగా నమోదైంది. గత ఆర్థిక సంవత్సరం (2024–25)లో ఇదే కాలానికి ఆర్జించిన రూ.851.5 కోట్ల లాభంతో పోలిస్తే దాదాపు 34 శాతం వృద్ధి కనబరిచింది. కమ్యూనికేషన్స్, రిటైల్, బీఎఫఎస్ఐ విభాగాలు మెరుగైన వృద్ధి సాధించడం ఇందుకు దోహదపడింది. ఈ క్యూ1లో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన 2.7 శాతం వృద్ధి చెంది రూ.13,351.2 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన త్రైమాసికంతో పోలిస్తే మాత్రం కంపెనీ లాభం 2.2 శాతం, ఆదాయం 0.2 శాతం తగ్గింది. ప్రస్తుతం ఐటీ రంగంలో నెలకొన్న అస్థిర వాతావరణంలో కంపెనీ ప్రణాళికలకు అనుగుణమైన పురోగతిని జూన్ త్రైమాసిక పనితీరు ప్రతిబింబిస్తోందని టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి అన్నారు. మరిన్ని ముఖ్యాంశాలు..గడిచిన మూడు నెలల్లో 80.9 కోట్ల డాలర్ల విలువైన కొత్త కాంట్రాక్టులను కంపెనీ దక్కించుకుంది.ఈ క్యూ1లో బీఎఫఎసఐ విభాగం నుంచి ఆదాయంలో వార్షిక ప్రాతిపదికన 4.7 శాతం వృద్ధి నమోదైంది. రిటైల్, లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్ 3.8 శాతం, కమ్యూనికేషన్స్ 2.5 శాతం వృద్ధి చెందాయి. మాన్యుఫాక్చరింగ్ విభాగ రెవెన్యూ మాత్రం 4 శాతం తగ్గగా.. టెక్నాలజీ, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రెవెన్యూ 3.3 శాతం తగ్గింది.ప్రాంతాల వారీగా చూస్తే, యూరప్ మార్కెట్ నుంచి ఆదాయం 11.7 శాతం పెరగగా.. అమెరికా నుంచి రెవెన్యూ 5.9 శాతం తగ్గింది.ఈ జూన్ 30 నాటికి టెక్ మహీంద్రాలో మొత్తం 1,48,517 మంది పనిచేస్తున్నారు. ఏడాది క్రితంతో పోలిస్తే ఉద్యోగులు నికరంగా 897 మంది పెరిగారు. ఐటీ విభాగ సిబ్బంది సంఖ్య మాత్రం 622 తగ్గుదలతో 79,987గా నమోదైంది. ఐటీ విభాగంలో ఉద్యోగుల వలసల (అట్రిషన్) రేటు 12.6 శాతానికి పెరిగింది.బుధవారం బీఎసఈలో కంపెనీ షేరు 1.94 శాతం పెరిగి రూ.1,609 వద్ద ముగిసింది. కంపెనీ త్రైమాసిక ఫలితాలను మార్కెట్ ట్రేడింగ్ ముగిసిన తర్వాత ప్రకటించింది

# బంగారం కొనాలనుకుంటున్నారా.



బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి ధరలు భారీ ఊరటనిచ్చాయి. వరుసగా రెండో సెషన్‌లో ధరలు పతనమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర స్వల్పంగా తగ్గింది. 24 క్యారెట్ల పుత్తడి ధర రూ.500 తగ్గి తులం ధర రూ.98,870కి చేరిందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అదే సమయంలో 22 క్యారెట్ల పసిడి ధర తగ్గి రూ.400 తగ్గి తులానికి రూ.98,400కి చేరుకుంది. వెండి ధర సైతం రూ.1000 తగ్గడంతో కిలో ధర రూ.1.11లక్షలకు పతనమైంది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 16.41 పెరిగి 3,341.37కి చేరకుంది. యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సుంకాల హెచ్చరికల నేపథ్యంలో గోల్డ్ 3,346కి పెరిగింది. ఈ నెలాఖరు నాటికి ఫార్మారంగంపై సుంకాలు విధించే అవకాశం ఉందని ట్రంప్ పేర్కొన్నారు.దాంతో పాటు సెమీ కండక్టర్లపై అదనపు సుంకాలు విధించే విషయాన్ని అమెరికా పరిశీలిస్తోన్నది. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్‌తో సహా 25 దేశాలపై కొత్త సుంకాలు విధిస్తున్నందున రిస్క్ అపిటైట్ తక్కువగా ఉందని కోటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ వెండి దాదాపు 1 శాతం పెరిగి ఔన్సుకు 38.05 డాలర్లకు చేరుకుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బంగారం బలపడుతుండగా.. వెండి తగ్గుతోంది. అన్నింటికంటే ముఖ్యంగా పెట్టుబడిదారుల ఆసక్తి మళ్లీ పెరుగుతోంది. గత కొన్ని వారాలుగా వెండి ఉత్పత్తులలో పెట్టుబడులు కొనసాగుతున్నాయి. ఫ్యూచర్స్ మార్కెట్‌లో ముఖ్యంగా చైనాలో ఓపెన్ ఇంట్రెస్ట్ కూడా పెరుగుతోంది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల గోల్డ్ రూ.99,280 ఉండగా.. 22 క్యారెట్ల పుత్తడి రూ.91వేలుగా ఉన్నది. మరో వైపు వెండి రూ.1.24లక్షలు పలుకుతున్నది.

# వీరమల్లుతో వెలిగిన బుర్జ్ ఖలీఫా



పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగుతో పాటు, తమిళ్, హిందీ ఇతర భాషల్లోనూ పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా జరగడం లేదు అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేయడమే గొప్ప విషయం అయింది. అలాంటిది ఆయన ప్రమోషన్స్‌కు హాజరు అవుతాడా అంటే ఖచ్చితంగా డౌటే అంటున్నారు. కనీసం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అయినా ఆయన వస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరమల్లు సినిమాకు సోషల్ మీడియాలో అభిమానులు ప్రచారం చేస్తున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు, నిర్మాత ఎఎం రత్నం సైతం సినిమా ప్రమోషన్స్‌కు ప్రయత్నాలు చేస్తున్నాడు. హీరోయిన్‌గా నటించిన నిధి అగర్వాల్‌ను ముందు పెట్టి ప్రచారం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వీరమల్లు సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం అయిన బుర్జ్ ఖలీఫాపై స్క్రీనింగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. బుర్జ్ ఖలీఫా పై అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్, సెలబ్రిటీల ఫోటోలు, ఇతరు ముఖ్య ఘట్టాలను స్క్రీనింగ్ చేయడం మనం చూస్తూ ఉంటాం.హరి హర వీరమల్లు సినిమాకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో అక్కడ ప్రదర్శించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా పబ్లిసిటీకి ఇది దోహద పడుతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్‌కి వచ్చిన పాజిటివ్ బజ్ నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెరిగాయి. అంతకు ముందు వరకు ఈ సినిమా ఎలా ఉంటుందో అని పవన్ కళ్యాణ్ అభిమానులు సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వారే ట్రైలర్ అనుకున్నంత బ్యాడ్‌గా ఏమీ లేదు. కనుక సినిమా కూడా బాగానే ఉంటుందేమో అని అంటున్నారు. ఈ సినిమా పబ్లిసిటీ ఇంకాస్త జోరు పెంచితే, ఇతర సెలబ్రిటీలను అయినా ముందుకు తీసుకు వస్తే తప్పకుండా సినిమా భారీ వసూళ్ల

# సెన్సార్ బోర్డుపై అనురాగ్ కశ్యప్ విమర్శలు



సెన్సార్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికేషన్ పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ నటి శ్రేయ ధన్వంతరితో పాటు టాలీవుడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తదితర సినీ ప్రముఖులు సెన్సార్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. మలయాళ సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు జానకి అని ఉండటం వల్ల అది సీతా దేవికి మరో పేరు అని ఆ పేరు తొలగించాలని సెన్సార్ బోర్డు కోరింది. దీంతో, సెన్సార్ బోర్డును తప్పుబడుతూ పలువురు విమర్శలు గుప్పించారు. తాజాగా ఇదే అంశంపై ప్రముఖ ఫిలింమేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ... కథలు రాసేటప్పుడు పురాణాల్లోని పేర్లను ఉపయోగించవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీని గురించి మనం ఆలోచించాలని... బతికున్న వ్యక్తుల పేర్లను పాత్రలకు ఎలాగో పెట్టలేము... ఇక మన పాత్రలకు XYZ, 123, ABC అనే పేర్లు పెట్టుకోవాలా అని ప్రశ్నించారు. సెన్సార్ బోర్డు మహారాష్ట్రలో ఉంటుందని... అక్కడ కూర్చున్న వారికి హిందీ సరిగా అర్థంకాదని... దీంతో కొన్ని పదాలను వారు తప్పుగా అర్థం చేసుకుని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుంటారని చెప్పారు.

# కింగ్‌డమ్. అన్న అంటేనే..




విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కింగ్‌డమ్.సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నా రు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు.ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు.ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెం చుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.

# 'స్పిరిట్' బ్యూటిఫుల్ ఫిలిమ్.. పుండు మీద కారం చల్లిన త్రిప్తి!



స్పిరిట్ కాస్టింగ్ ఎంపిక విషయంలో దీపికతో సందీప్ వంగా విభేధాల గురించి చాలా చర్చ సాగుతోంది. దీపిక యారొగెన్సీ కారణంగా అవకాశం కోల్పోయిందని చాలా మంది భావిస్తున్నారు. ఇది కేవలం ఎనిమిది గంటల పనిదినం లేదా అదనపు పారితోషికం, లాభాల్లో వాటా కోరడం వంటి చిన్న విషయాలే కాదు... అంతకుమించి దీపిక ఫెమినిజాన్ని, బాసిజాన్ని ప్రదర్శించి చివరికి గొప్ప అవకాశం కోల్పోయిందని చెబుతున్నారు. ఇదిలా ఉండగానే పుండు మీద కారం చల్లినట్టు ఇప్పుడు త్రిప్తి దిమ్రీ లైన్ లో కొచ్చింది. ఈ బ్యూటీ చాలా సింపుల్ గా స్పిరిట్ గురించి ఒక కామెంట్ చేసింది. స్పిరిట్ బ్యూటిఫుల్ ఫిలిం! ఇందులో నేను నటిస్తున్నాను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మరో సౌత్ హీరో విశాల్ సరసన నటిస్తున్నానని పేర్కొన్న త్రిప్తి దిమ్రీ, ఆ సినిమా రిలీజ్ కి వస్తున్నందున దానిపైనే పూర్తిగా దృష్టి పెట్టానని తెలిపింది. ఆ తర్వాత వంగాస్ స్పిరిట్‌లో నటిస్తున్నానని తెలిపిన త్రిప్తి, ఇది బ్యూటిఫుల్ ఫిలిం అని పేర్కొంది. ఇదివరకూ వచ్చిన కథనాల ప్రకారం.. సెప్టెంబర్ లో స్పిరిట్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాత ప్రణయ్ వంగా ఇప్పటికే దీనిని ఖరారు చేసారు. తాజా ఇంటర్వ్యూలో దీపిక ఎగ్జిట్ కి కారణం ఏమిటో ప్రస్తావించకుండానే .. బ్యూటిఫుల్ ఫిలింలో దీపిక అవకాశం కోల్పోయిందని చెప్పకనే చెప్పింది త్రిప్తి దిమ్రీ.



# రెండేళ్ల గ్యాప్ ..!

మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన సాయి దుర్గ తేజ్ కెరీర్ ఆరంభంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేశాడు. 2014లో పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన సాయి తేజ్ ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చాడు. 2015లో రేయ్, సుబ్రమణ్యం ఫర్ సేల్, 2016లో సుప్రీం, తిక్క, 2017లో విన్నర్, నక్షత్రం, జవాన్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. 2020 వరకు ఈయన వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూనే వచ్చాడు. కానీ ఈ మధ్య కాలంలో ఈ మెగా హీరో సినిమాలు చూద్దామన్నా కనిపించడం లేదు. 2023లో చివరగా బ్రో సినిమాతో ఈ మెగా హీరో వచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో సాయి దుర్గ తేజ్ ముఖ్య పాత్రలో నటించాడు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. ఆ సినిమా తర్వాత సాయి తేజ్ వెంటనే సినిమాను కమిట్ కాలేదు. విరూపాక్ష సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చేరిన సాయి తేజ్ ఆ రేంజ్ సినిమా కోసం చాలా వెయిట్ చేశాడు. ఎట్టకేలకు సంబరాల యేటి గట్టు అనే సినిమాను మొదలు పెట్టాడు. ఆ సినిమా షురూ అయ్యి చాలా కాలం అయింది. ఈ ఏడాది ప్రథమార్థంలోనే సినిమా విడుదల చేయాలని భావించినప్పటికీ సాధ్యం కాలేదు. మొన్నటి వరకు సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడు ఈ ఏడాదిలోనే సినిమా విడుదల సాధ్యం అయ్యేలా లేదు. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సంబరాల యేటి గట్టు సినిమా విడుదల తేదీని మార్చబోతున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్నా కూడా విడుదల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. సోలో రిలీజ్ కోసం కాస్త ఎక్కువ సమయం వేచి చూడాలని భావిస్తున్నారు. ఇప్పటికే సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఇప్పటి వరకు ఆయన నుంచి సినిమాలు మాత్రం రాలేదు. సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు కొత్త సినిమాను విడుదల చేయక పోవడంతో మెగా ఫ్యాన్స్‌తో పాటు, రెగ్యులర్ ప్రేక్షకులు, మీడియా సర్కిల్స్ వారు ఈ మెగా హీరోపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




# అమెరికాలో 'శంభాల' హవా..

## టీజర్ తోనే స్ట్రాంగ్ బజ్!

యంగ్ హీరో ఆది సాయికుమార్ తనదైన నటనతో వేరియేషన్ పాత్రల్లో కనిపిస్తూ అభిమానులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల అతను ఎంచుకుంటున్న కథలు, కథానాయికలు కొత్తగా ఉండడమే కాకుండా, మార్కెట్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు నటిస్తున్న శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్ సినిమా టీజర్‌కు విదేశీ తెలుగు సభలో అద్భుత స్పందన లభించింది. ఈ సినిమాకు సంబంధించి పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి వైరల్ ట్రాక్ రికార్డు అందుకున్నాయి. ఈ చిత్రాన్ని యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. సినిమా పక్కా సూపర్ నేచురల్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగనుందని టీజర్ ద్వారా ఒక క్లారిటి అయితే ఇచ్చేశారు. ఆది పాత్రలో అంతరంగిక పోరాటం, విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అన్నీ ప్రేక్షకుల మనసును ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా సినిమాపై అంచనాలను పెంచింది. తాజాగా అమెరికాలో జరిగిన ప్రముఖ తెలుగు సంఘం నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 ఈవెంట్‌లో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం హైలైట్‌గా మారింది. టాలీవుడ్ ప్రముఖులు అల్లు అర్జున్, సమంత, శ్రీలీల, సుకుమార్ ఈ వేడుకలో పాల్గొనగా, సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ స్టేజ్ పర్ఫామెన్స్ ఇచ్చారు. అదే సమయంలో థమన్ తాను ఆలపించిన నేపథ్య సంగీతంతో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం ప్రేక్షకులను ఆహ్లాదానికి గురిచేసింది. ఆదిని చూసి అందరూ చప్పట్లతో మద్దతు ఇచ్చారు.